ప్రజా కలం
Digital Editions
http://prajakalam.com
epaper.prajakalam.com
paperboy.com
www.magzter.com

epaper.prajakalam.in
www.prajakalam.in
Published From Nizamabad
PRGI No.TELTEL/2010/33275
# ప్రజా కలం
PRAJA KALAM Telugu Daily తెలుగు దినపత్రిక

ప్రజా కలం
PRAJA KALAM Telugu Daily
Classifieds & Public Notice Advertising
5 Lines Rs.250 only
క్లాసిఫైడ్స్ సంప్రదించండి
9010972526

శనివారం | 29-08- 2026 | సంపుటి: 17, సంచిక: 147, నిజామాబాద్, పేజీలు : 8, వెల : 3/- | ◆ ఎడిటర్: కలకొండ రామకృష్ణ ◆



## మధ్య ఆసియాపై భారత్ ఫోకస్..

### మోదీ కీలక పర్యటన

హైదరాబాద్, ఆగస్టు 28 (ప్రజా కలం ప్రతినిధి)

మధ్య ఆసియాలో భారత్ వ్యూహాత్మక, ఆర్థిక సంబంధాలను మరింత బలోపేతం చేయడమే లక్ష్యంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాలుగు రోజుల పర్యటనకు శనివారం శ్రీకారం చుట్టనున్నారు. ఆగస్టు 29 నుంచి సెప్టెంబరు 1 వరకు ఉజ్బెకిస్థాన్, కిర్గిజిస్థాన్‌లలో ఆయన పర్యటించనున్నారు. తొలుత తాష్కెంట్ చేరుకోనున్న మోదీ.. ఉజ్బెకిస్థాన్ అధ్యక్షుడు షవ్‌కత్ మిర్జియోయెవ్‌తో ద్వైపాక్షిక చర్చలు నిర్వహించనున్నారు. అనంతరం బిష్కెక్‌లో జరిగే షాంఘై సహకార సంస్థ(ఎస్‌సీఓ) 26వ శిఖరాగ్ర సమావేశంలో పాల్గొననున్నారు. మోదీ ఉజ్బెకిస్థాన్‌లో పర్యటించడమిది నాలుగోసారి. ఇరు దేశాల మధ్య వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని మరింత ముందుకు తీసుకెళ్లడమే లక్ష్యంగా ఈ చర్చలు సాగనున్నాయి. వాణిజ్యం, పెట్టుబడులు, రక్షణ, డిజిటల్ అనుసంధానం, ఇంధనం, విద్య, ప్రజల మధ్య సంబంధాలపై ఇరుదేశాల నేతలు సమీక్షించనున్నారు.

తరువాయి 2వ పేజీలో...

## ఇందిరమ్మ ఇళ్లు

# దక్కేదెవరికో?

- నియోజకవర్గంలో 480 ఎల్ఐజీ ఫ్లాట్స్‌కు 5,976 మంది అర్హులు
- ఒక్కో ఫ్లాట్‌కు సుమారు 13మంది ఆశావాహులు ఎదురుచూపు
- నేడు కేపీహెచ్‌బీ ఫంక్షన్‌హాల్లో డ్రా ద్వారా లబ్ధిదారుల ఎంపిక



హైదరాబాద్, ఆగస్టు 28 (ప్రజా కలం ప్రతినిధి)

హైదరాబాద్ నగరంలోని కూకట్‌పల్లిలో సొంత ఇంటి కోసం ఎదురు చూస్తున్న వారికి కాంగ్రెస్ ప్రభుత్వం శుభవార్త తెలిపింది. ఇందిరమ్మ ఇళ్ల కోసం ఆశావాహులు ఆగస్టు 15 వరకు దరఖాస్తులు చేసుకున్నారు. క్యూర్ పరిధిలో అత్యధికంగా కూకట్‌పల్లి నియోజకవర్గంలోనే 9,208 దరఖాస్తులు రాగా.. అందులో నుంచి 360 డిగ్రీ యాప్ ద్వారా కొన్నింటిని తొలగించి ఫైనల్ జాబితా ఈనెల 25న 5,976 మంది అర్హులని ప్రకటించారు. అందులో నుంచే ఈనెల 29న (శనివారం) ఉదయం 11 గంటల నుంచి డ్రా ద్వారా 480 కుటుంబాలను ఎంపిక చేయనున్నారు.

**కూకట్‌పల్లిలోనే సీఎం శంకుస్థాపన..**

క్యూర్ పరిధిలో లక్ష ఇందిరమ్మ ఇళ్లు నిర్మించడమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం చకచకా అడుగులు వేస్తోంది. తొలి దశగా ఒక్కో నియోజకవర్గంలో 480 ఇళ్లు కట్టించి ఇస్తామని సీఎం రేవంత్‌రెడ్డి చెప్పిన విషయం తెలిసిందే. ఇందులో భాగంగానే ఈనెల 13న ఇందిరమ్మ టవర్స్‌కు కూకట్‌పల్లి నియోజకవర్గం కేపీహెచ్‌బీలోని హౌసింగ్‌బోర్డు స్థలంలో సీఎం శంకుస్థాపన చేశారు. నగరంలో మిగతా నియోజకవర్గాలతో పోలిస్తే ఇక్కడ నిర్మించే ఇందిరమ్మ టవర్స్ స్థలం అత్యంత ఖరీదైనదిగా చెప్పవచ్చు. ఇక్కడ నిర్మించే ఒక్కో ఫ్లాట్ ధర రూ.50లక్షల వరకు ఉంటుందని ఇప్పటికే అధికారులు ప్రకటించారు. ఇందులో లబ్ధిదారుని వాటా కింద రూ.6లక్షలు చెల్లించాల్సి ఉండగా.. రూ.5లక్షలు ప్రభుత్వం రాష్ట్రంలో ఇతర నియోజకవర్గాల్లో నిర్మాణానికి ఇస్తున్నట్టు ఇక్కడ కూడా ఇస్తామని ప్రకటించారు.

దీంతో హైటెక్‌సిటీ ప్రాంతానికి చేరువలో ఉన్న కేపీహెచ్‌బీలో ఇందిరమ్మ టవర్స్‌కు దరఖాస్తులు వెల్లువెత్తాయి. ఇక్కడ నాలుగు టవర్లు నిర్మించనున్నారు. ఒక్కో టవర్ జీ ప్లస్ 10 అంతస్తులతో 120 ఫ్లాట్స్ చొప్పున మొత్తం 480 నిర్మిస్తున్నారు. స్క్రూట్నీకి ముందు ఒక్కో ఫ్లాట్‌కు దరఖాస్తులు 19మంది పడగా.. వడపోత అనంతరం ఒక్కో ఫ్లాట్‌కు సుమారు 13మంది ఆశావాహులు వేయి కళ్లతో ఎదురుచూస్తున్నారు. ఒక్కో ఫ్లాట్ 528 ఎస్‌ఎఫ్‌టీతో సింగిల్ బెడ్రూం నిర్మించి లబ్ధిదారులకు అందజేయనున్నారు.

తరువాయి 2వ పేజీలో...



## ఖమ్మం బాలికను పరామర్శించిన మంత్రి పొంగులేటి

హైదరాబాద్, ఆగస్టు 28 (ప్రజా కలం ప్రతినిధి)

ఖమ్మం జిల్లాలో దారుణ ఘటనకు గురై నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాలికను రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రిపొంగులేటి శ్రీనివాసరెడ్డి శుక్రవారం పరామర్శించారు.

బాలిక ఆరోగ్య పరిస్థితిని వైద్యులను అడిగి తెలుసుకున్న మంత్రి, అందుతున్న చికిత్సపై ఆరా తీశారు. బాలికకు మెరుగైన వైద్యం అందించి, త్వరగా కోలుకునేలా అన్ని చర్యలు తీసుకోవాలని వైద్యులను కోరారు. బాలిక కుటుంబ సభ్యులను పరామర్శించిన మంత్రి వారికి ధైర్యం చెప్పారు. బాలికకు న్యాయం జరిగేలా ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉంటుందని, నిందితులపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని భరోసా ఇచ్చారు. బాలిక ఆరోగ్య పరిస్థితిని ప్రభుత్వం ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తుందని మంత్రి పొంగులేటి తెలిపారు. సంఘటన జరిగిన అనంతరం ఆ బాలిక ఆసుపత్రిలో అడ్మిట్ అయినప్పటి నుంచి ఎప్పటికప్పుడు ఆ బాలిక ఆరోగ్యపరిస్థితిని పర్యవేక్షించడం తోపాటు కుటుంబ సభ్యుల బాగోగులను కూడా తెలుసుకుంటూ అవసరమైన సహాయాన్ని అందిస్తున్నామని ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి పేర్కొన్నారు.

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి రాఖీ కట్టిన చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి



మహేశ్వరం, ఆగస్టు 28,(ప్రజా కలం)

పవిత్ర రక్షాబంధన్ పర్వదినాన్ని పురస్కరించుకుని తెలంగాణ ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డిని టీపీసీసీ ప్రధాన కార్య దర్శి, బడంగ్‌పేట్ మాజీ మేయర్, మహేశ్వరం నియోజకవర్గ నాయకురాలు చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి రాఖీ కట్టి హృదయపూర్వక రక్షాబంధన్ శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా రాష్ట్ర అభివృద్ధి, పురోగతి కోసం అహర్నిశలు కృషి చేస్తున్న ముఖ్యమంత్రి కి భగవంతుడు ఆయురారోగ్యాలు, సుఖ సంతోషాలు, సదా విజయాన్ని ప్రసాదించాలని ఆకాంక్షించారు.

## అన్నాచెల్లెళ్ల మధ్య ఉన్న ప్రేమ ఆప్యాయత అనురాగానికి ప్రతీకగా రాఖీ పండగ

### తమ్ముడికి రాఖీ కట్టిన ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి

మహేశ్వరం, ఆగస్టు 28,(ప్రజా కలం)

రక్షాబంధన్ పర్వదినం సందర్భంగా మహేశ్వరం ఎమ్మెల్యే, మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి తన తమ్ముడు నరసింహారెడ్డి నివాసంలో రాఖీ కట్టి, అన్నాచెల్లెళ్ల మధ్య ఉన్న ప్రేమ, ఆప్యాయత, అనురాగానికి ప్రతీకగా నిలిచే ఆత్మీయ క్షణాలను పంచుకున్నారు. అన్నాచెల్లెళ్ల అనుబంధానికి ప్రతీకగా నిలిచే రక్షాబంధన్ పండుగ మన కుటుంబ విలువలను, ప్రేమానురాగాలను మరింత బలోపేతం చేస్తుందని సబితా ఇంద్రారెడ్డి పేర్కొన్నారు. ఈ పవిత్రమైన రక్షాబంధన్ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రజలందరికీ హృదయపూర్వక రక్షాబంధన్ శుభాకాంక్షలు తెలిపారు. ప్రతి



అక్కాచెల్లెళ్ల జీవితాల్లో అన్నదమ్ముల ప్రేమ, ప్రతి అన్నదమ్ముల జీవితాల్లో అక్కాచెల్లెళ్ల ఆప్యాయత ఎల్లప్పుడూ నిండాలని, ప్రతి కుటుంబంలో సుఖసంతోషా లు, ఆనందం వెల్లివిరియాలని ఆకాంక్షించారు.

## రాయదుర్గ్ భూముల వేలంలో రికార్డ్

# ఎకరాకు రూ.266.53 కోట్లు

### రిజర్వ్ ధరపై 52.3 శాతం ప్రీమియం

హైదరాబాద్, ఆగస్టు 28 (ప్రజా కలం ప్రతినిధి)

హైదరాబాద్‌లోని రాయదుర్గ్ ప్రాంతంలో తెలంగాణ పారిశ్రామిక మౌలిక వసతుల సంస్థ (టీజీఐఐసీ) నిర్వహించిన తాజా భూముల వేలం భారీ స్పందనను లభించింది. రాయదుర్గ్‌లోని 5.38 ఎకరాల విస్తీర్ణం కలిగిన ప్లాట్-పీ2ను ఎకరాకు రూ.269 కోట్ల ధరకు వేలం వేయగా.. మొత్తం రూ.1,447.22 కోట్ల ఆదాయం లభించింది. ఇదే క్రమంలో గత వారం నిర్వహించిన ప్లాట్-పీ1 వేలం కూడా అత్యంత భారీ ధరను నమోదు చేసింది. 5.25 ఎకరాల విస్తీర్ణం కలిగిన ఈ ప్లాట్ ఎకరాకు రూ.264 కోట్ల ధర పలకగా.. మొత్తం రూ.1,386 కోట్ల ఆదాయం వచ్చింది. ఇందులో వేలం విలువలో 25 శాతం మొత్తాన్ని తొలి దశ చెల్లింపుగా ఇప్పటికే ప్రభుత్వం అందుకుంది. తాజాగా నిర్వహించిన పీ2 వేలం ఫలితాన్ని, గత వారం పీ1 వేలం ఫలితాన్ని కలిపి చూస్తే.. కేవలం 10.63 ఎకరాల భూమి ద్వారా టీజీఐఐసీకి ఏకంగా రూ.2,833.22 కోట్ల ఆదాయం సమకూరింది. ఈ రెండు వేలాల్లో ఎకరాకు సగటున రూ.266.53 కోట్ల ధర లభించడం విశేషం.






**పెట్టుబడిదారుల నమ్మకానికి నిదర్శనం**

కేవలం వారం రోజుల వ్యవధిలో నిర్వహించిన రెండు వేలాల్లోనూ ఎకరాకు రూ.260 కోట్లకు పైగా ధర పలకడం రాయదుర్గ్ ప్రాంతంపై పెట్టుబడిదారులలో ఉన్న బలమైన ఆసక్తికి అద్దం పడుతోంది. రాయదుర్గ్ కారిడార్‌పై ప్రముఖ డెవలపర్లు, పెట్టుబడిదారుల్లో ఉన్న విశ్వాసాన్ని ఈ ధరల వెల్లడి స్పష్టంగా చాటుతోంది. హైదరాబాద్ భవిష్యత్ వృద్ధి అవకాశాలపై పెట్టుబడిదారుల్లో బలమైన నమ్మకం ఉందని ఈ వేలం ఫలితాలు వెల్లడిస్తున్నాయి. విస్తరిస్తున్న వ్యాపార వ్యవస్థ, మెరుగైన మౌలిక వసతులు, రవాణా అనుసంధానం, దేశంలోని ప్రముఖ వ్యాపార--పెట్టుబడి కేంద్రంగా హైదరాబాద్‌కు పెరుగుతున్న ప్రాధాన్యం.. ఇవన్నీ రాయదుర్గ్ భూములకు భారీ డిమాండ్‌కు కారణమయ్యాయని అధికారులు స్పష్టం చేస్తున్నారు.

తరువాయి 2వ పేజీలో...

## కలం కౌంటర్



## గ్రామాల అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళికలు

### -మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్



వెల్గటూర్, ఆగస్టు 28, ప్రజాకలం, ప్రతినిధి :

తెలంగాణలో గల ప్రతి గ్రామం అభివృద్ధి చెందేలా రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక ప్రణాళికలను తయారు చేస్తుందని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్డూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. శుక్రవారం వెల్గటూర్ మండ లంలోని సంకెనపెల్లి గ్రామం లో నూతనంగా నిర్మించిన గ్రామపంచాయతీ భవనా న్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ గ్రామాలే దేశానికి పట్టుకొమ్మలని అన్నారు. ఇక్కడ నిర్మించిన గ్రామపంచాయతీ భవనానికి మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం (MGNREGS) కింద రూ.20 లక్షల నిధులు మంజూరైనట్లు తెలిపారు. గ్రామాల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్య త ఇస్తుందని తెలిపారు.

తరువాయి 2వ పేజీలో...

ప్రజా కలం
PRAJA KALAM Telugu Daily
ప్రకటనలకు ఆహ్వానం
క్లాసిఫైడ్స్
లీగల్ నోటీసులు
ప్రారంభోత్సవం
స్వదేశాగమనం
షష్టిపూర్తి మహోత్సవం
జన్మదిన శుభాకాంక్షలు
షష్టిపూర్తి మహోత్సవం
వివాహ మహోత్సవం
శ్రద్ధాంజలి
పదవీ విరమణ
అన్ని రకముల ప్రకటనలకు సంప్రదించండి
94403 52123, 9010972526
79939 41570, 80083 72900
95535 39999, 98490 07793

## గ్రామాల అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళికలు

మొదటి పేజీ తరువాయి...

గ్రామపంచాయతీ భవనాలు ప్రజలకు ప్రభుత్వ సేవలను మరింత చేరువ చేయడంతో పాటు, గ్రామ పాలనను సమర్థవంతంగా నిర్వహిం చేందుకుదోహదపడతాయని అన్నారు. కేంద్ర ప్రభుత్వం అందజేస్తు న్న నిధులను సద్విని యోగం చేసుకుంటూ గ్రామాల్లో అవసరమైన మౌలిక వసతులను కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. సంకెనపెల్లి గ్రామ అభివృద్ధికి అవసరమైన పనులను దశలవారీగా చేపట్టి, ప్రజలకు మెరుగైన సౌకర్యాలు అందించేలా కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## మధ్య ఆసియాపై భారత్ ఫోకస్..

మొదటి పేజీ తరువాయి...

భారత్ 'వికసిత్ భారత్ 2047', ఉజ్బెకిస్థాన్ 'ఉజ్బెకిస్థాన్-2030' అభివృద్ధి లక్ష్యాల మధ్య సహకారానికి ఉన్న అవకాశాలపైనా చర్చించనున్నారు. కాగా.. మధ్య ఆసియాలో భారత్‌కు ఉజ్బెకిస్థాన్ కీలక భాగస్వామిగా వ్యవహరిస్తోంది. వాణిజ్యం, ఇంధనం, ఆరోగ్యం, ఔషధాలు, వ్యవసాయం, రసాయనాలు, యంత్ర పరికరాలు తదితర రంగాల్లో సహకారాన్ని మరింత విస్తరించే దిశగా ప్రయత్నాలు చేస్తున్నట్టు ఆ దేశ అధ్యక్ష కార్యాలయం వెల్లడించింది.
ఈ పర్యటనలో భాగంగా తాష్కెంట్‌లోని లాల్ బహదూర్ శాస్త్రి స్మారకాన్ని, మహాత్మా గాంధీ కేంద్రాన్ని మోదీ సందర్శించనున్నారు. ఆ తర్వాత కిర్గిజిస్థాన్ రాజధాని బిష్కెక్‌కు వెళ్లనున్నారు. ఆగస్టు 31, సెప్టెంబరు 1న జరిగే ఎస్‌సీఓ సదస్సులో ఆయన ప్రసంగించనున్నారు. భద్రత, అనుసంధానం, అవకాశాలు అనే మూడు అంశాలను భారత్ కీలకంగా ప్రస్తావించనున్నారు. ఈ ఏడాది 25వ వార్షికోత్సవాన్ని నిర్వహించుకుంటున్న ఎస్‌సీఓలో.. భారత్ 2017 నుంచి పూర్తి సభ్యదేశంగా కొనసాగుతోంది. ఈ సదస్సు సందర్భంగా పలు దేశాధ్యక్షులతో ద్వైపాక్షిక భేటీలూ జరిగే అవకాశముంది. రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్‌తో మోదీ సమావేశం కూడా ఖరారైనట్లు సమాచారం.

# ఇందిరమ్మ ఇళ్లు దక్కేదెవరికో?

మొదటి పేజీ తరువాయి...

ఇంత చిన్న మొత్తంలో ఇళ్లు నిర్మించే బిల్డర్స్ లేరు. అన్ని అనుమతులతో ఇలాంటి ఇల్లు కొందామనుకున్నా అందుబాటులో లేవు. రాష్ట్ర ప్రభుత్వం హౌసింగ్‌బోర్డు ద్వారా ఇందిరమ్మ పేరుతో నిర్మిస్తున్న ఎల్‌ఐజీ టవర్స్ కోసం ఎంతో ఆశగా ఎదురుచూస్తున్నారు.

గత బీఆర్ఎస్ ప్రభుత్వం డబుల్‌బెడ్రూం ఇళ్లు నిర్మించిన తర్వాత ఆన్‌లైన్‌లో లాటరీ ద్వారా ఎంపిక చేయగా.. తాజాగా కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం నిర్మాణ పనులు ప్రారంభం కాక ముందే లబ్ధిదారులను డ్రా ద్వారా ఎంపిక చేస్తోంది. దీని ద్వారా విద్య, ఉద్యోగం, ఉపాధికి ఇబ్బంది పడకుండా ఎక్కడ నివాసం ఉంటున్నారో అదే ప్రాంతంలో సొంత ఇల్లు నిర్మించి ఇస్తున్నామని సీఎం ఇప్పటికే ప్రకటించారు. ఆ దిశగా కేపీహెచ్‌బీలో గజం రూ.1.5-2.25లక్షలు పలికే ప్రాంతంలో ఉచితంగా స్థలం రిజిస్ట్రేషన్ చేసి ఇవ్వనుంది. దీంతో ఇక్కడ డ్రాలో ఫ్లాట్ వస్తే ఎంతో అదృష్టవంతులు అని చెప్పవచ్చు. 29న సాయంత్రం 5 గంటలలోపే ఫలితం తెలిసిపోతుంది.

ఒకవేళ లేటు అయినా పూర్తిచేసి లబ్ధిదారులను ఎంపిక చేసిన తర్వాతనే ఇక్కడి నుంచి బయటకు వెళ్తామని ఈఈ కిరణ్‌బాబు తెలిపారు. మిగతా నియోజకవర్గాలతో పోలిస్తే ఇక్కడ అర్హుల జాబితా ఎక్కువగా ఉందన్నారు. ఇక్కడ జరిగే ప్రక్రియ అంతా మీ ఫోన్‌లో కూడా చూసుకోవచ్చన్నారు. దశలవారీగా నిర్మించనున్న ఇళ్లల్లో మిగతా వారికి కూడా ప్రభుత్వం అవకాశం కల్పిస్తుందన్నారు. ప్రస్తుతం కేవలం పైలట్ ప్రాజెక్టు మాత్రమే అన్నారు. ఫ్లాట్ రాని వారు నిరాశ చెందాల్సిన అవసరం లేదని తదుపరి ప్రాజెక్ట్‌లో వారికి కూడా ఇల్లు కట్టించి ఇవ్వడమే ప్రభుత్వ లక్ష్యంగా పెట్టుకుందన్నారు. పైరవీలకు తావులేదు..

లబ్ధిదారుల సమక్షంలోనే శనివారం డ్రా తీయనున్నారు. ఇందు కోసం కేపీహెచ్‌బీ ఫంక్షన్‌హాల్‌లో ఏర్పాట్లు చేశారు. డైనింగ్‌హాల్ పక్కనే ఉన్న పార్కింగ్ స్థలంలో కూడా భారీ ఎల్‌ఈడీ స్క్రీన్లు ఉంటాయన్నారు. సీట్లు సరిపడా లేకపోతే ఇక్కడ జరిగే డ్రాను ప్రత్యక్షంగా వీక్షించేందుకు ఆన్‌లైన్ లింక్ కూడా ఉందన్నారు.

ఎవరైనా ఫ్లాట్ ఇప్పిస్తామని చెప్పినా నమ్మవద్దని, డ్రాలో ఎవరికి వస్తే వారే లబ్ధిదారు అన్న విషయం గుర్తుంచుకోవాలన్నారు. ఇక్కడ డ్రాలో ఏవైనా సందేహాలు ఉంటే హౌసింగ్‌బోర్డు కార్యాలయంలో సంప్రదించాలి అన్నారు. మధ్యవర్తులకు తావు లేదు. దరఖాస్తుదారుల నుంచే ఫైనల్ లిస్ట్ తయారు చేశాం. అన్ని నిబంధనలు పాటిస్తూ లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ అంతా పారదర్శకంగా జరుగుతుందని అధికారులు తెలిపారు.

## రాయదుర్గ్ భూముల వేలంలో రికార్డ్ ఎకరాకు రూ.266.53 కోట్లు

మొదటి పేజీ తరువాయి...

ఈ పరిణామం హైదరాబాద్‌ను దేశంలోనే అత్యంత చురుకైన, ఆకర్షణీయమైన రియల్ ఎస్టేట్ మార్కెట్లలో ఒకటిగా మరోసారి నిలబెట్టిందని టీజీఐఐసీ వర్గాలు తెలిపాయి.

**ప్రజా ప్రభుత్వ విధానాలకు ప్రశంసలు**

ఈ రికార్డు జరిగిన సందర్భంగా టీజీఐఐసీ వైస్ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ కే. శశాంక, ఐఏఎస్ మాట్లాడుతూ... హైదరాబాద్, తెలంగాణపై పెట్టుబడిదారుల విశ్వాసానికి తాజా వేలం బలమైన నిదర్శనమని అన్నారు. రాయదుర్గ్ ప్రాంతం అత్యుత్తమ వ్యాపార, పెట్టుబడి గమ్యస్థానంగా కొనసాగుతున్న విషయాన్ని ఈ వేలం మరోసారి నిరూపించిందని పేర్కొన్నారు. వ్యూహాత్మకంగా కీలక ప్రాంతాల్లో ఉన్న భూములకు ఎంతటి డిమాండ్ ఉందో ఈ ధరలు స్పష్టం చేస్తున్నాయని చెప్పారు. పారదర్శకమైన, పోటీతో కూడిన వేలం ప్రక్రియ ద్వారా ప్రభుత్వ భూములకు ఉన్న విలువను గరిష్ఠ స్థాయికి తీసుకెళ్లే అవకాశం ఉందని శశాంక తెలిపారు. పెట్టుబడిదారులకు అనుకూలమైన ప్రభుత్వ విధానాలు, నిరంతర మౌలిక వసతుల అభివృద్ధి ఈ విజయానికి దోహదపడ్డాయని పేర్కొన్నారు.

**ఎంఎస్‌టీసీ వేదికగా వేలం**


ఈ భూముల వేలం ప్రక్రియను ఎంఎస్‌టీసీ ఈ-ఆక్షన్ వేదిక ద్వారా నిర్వహించారు. టీజీఐఐసీకి ప్రత్యేక లావాదేవీ సలహాదారుగా జేఎల్ఎల్ వ్యవహరించింది. మార్కెట్‌లో భూములకు సరైన స్థానం కల్పించడం, పెట్టుబడిదారులను ఆకర్షించడం, వారితో అనుసంధానం చేయడం, పోటీ ధరల వెల్లడి జరిగేలా చూడడంలో జేఎల్ఎల్ కీలక సహకారం అందించింది.

**ప్రభుత్వ ఆస్తులకు భారీ విలువ**

రాయదుర్గ్ లో జరిగిన ఈ రెండు వేలాల సమిష్టి ఫలితం తెలంగాణ ప్రభుత్వం చేపడుతున్న వ్యూహాత్మక భూముల నగదీకరణ ప్రక్రియలో మరో కీలక మైలురాయిగా నిలిచింది. వ్యూహాత్మకంగా కీలక ప్రాంతాల్లో ఉన్న ప్రభుత్వ భూములను పారదర్శకంగా, మార్కెట్ ఆధారిత విధానంలో వేలం వేయడం ద్వారా భారీ విలువను సృష్టించవచ్చని ఈ ఫలితాలు చాటిచెబుతున్నాయి. కేవలం 10.63 ఎకరాల భూమితో రూ.2,833.22 కోట్ల ఆదాయం రావడం రైదుర్గ్ ప్రాంతానికి ఉన్న వ్యూహాత్మక ప్రాధాన్యాన్ని, హైదరాబాద్ పెట్టుబడి గమ్యస్థానంగా సాధిస్తున్న బలాన్ని మరోసారి స్పష్టం చేసింది.

# ఘనంగా ఎమ్మెల్యే పవార్ రామరావ్ పటేల్ జన్మదిన వేడుకలు

**-అభిమానుల మెగా రక్తదాన శిబిరం**
**-పరిసర గ్రామాల నుండి పెద్ద మొత్తంలో తరలివచ్చిన ప్రజలు**
**-ఆశ్రమ పాఠశాలలో విద్యార్థులతో కలిసి భోజనం చేసిన ఎమ్మెల్యే**
**-ఎమ్మెల్యే కు తులభారం వేసిన అభిమానులు**



నిర్మల్ ఆగస్టు 28 (ప్రజా కలం జిల్లా ప్రతినిధి)

బైంసా పట్టణంతో పాటు నియోజకవర్గంలోని అన్ని గ్రామాల్లో ఎమ్మెల్యే పవార్ రామరావ్ పటేల్ జన్మదిన వేడుకలను ఆయన అభిమానులు, బిజెపి నాయకులు, కార్యకర్తలు ఘనంగా జరుపుకున్నారు ఉదయం నుండి ఆయన నివాసమైన ఎస్ ఎస్ జిన్నింగ్ ఫ్యాక్టరీ జనసంద్రమైంది. ఉదయం వేళ బాసర ఆలయ ఇ. వో తో పాటు ఆలయ అర్చకులు ఎమ్మెల్యే నివాసానికి చేరుకొని ఆశీర్వచనాన్ని అందజేశారు.. ఉదయం నుండి రాత్రి వరకు ఎమ్మెల్యే నివాసానికి అన్ని మండలాలోని గ్రామాల నుండి కార్యకర్తలు, నాయకులు పెద్ద మొత్తం లో తరలి వచ్చి శుభాకాంక్షలు తెలిపారు..

ఎమ్మెల్యేకు అభిమానుల తులాభారం

ఎమ్మెల్యే పవార్ రామరావ్ పటేల్ జన్మదినోత్సవం సందర్భంగా అభిమానులు లడ్డుతో తులాభారం వేసి తమ అభిమానాన్ని చాటుకున్నారు.

అభిమానుల మెగా రక్తదాన శిబిరం

జన్మదినోత్సవం వేళ అభిమానులు మెగా రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. శిబిరంలో 40 మందికి పైగా రక్తదానం చేశారు. ఉదయం వేళ రక్తదాన శిబిరాన్ని ఎమ్మెల్యే పవార్ రామరావ్ పటేల్ ప్రారంభించారు.

ఆశ్రమం పాఠశాలలో విద్యార్థులతో కలిసి భోజనం చేసిన ఎమ్మెల్యే

జన్మదినోత్సవం సందర్భంగా ఎమ్మెల్యే పవార్ రామరావ్ పటేల్ ఆశ్రమ పాఠశాలలో బాలికలతో కలిసి భోజనం చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో చిన్నారులు కేక్ కట్ చేసి, రాఖీలు కట్టి ఎమ్మెల్యేకు శుభాకాంక్షలు తెలియజేశారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆశ్రమ పాఠశాలకు రెండు కోట్ల రూపాయల నిధులు మంజూరు చేయడం జరిగిందన్నారు. త్వరలో టెండర్ ప్రక్రియ ప్రారంభమై పనులు ప్రారంభమవుతాయన్నారు.

పురుషోత్తం మహారాజ్ కీర్తన ప్రవచనం

జన్మదినోత్సవం వేళ ఎస్ఎస్ జిన్నింగ్ ఫ్యాక్టరీ పురుషోత్తమ్ మహారాజ్ కీర్తన ప్రవచనం ఉండడంతో పెద్ద సంఖ్యలో ప్రజలు తరలివచ్చారు. ఈ సందర్భంగా తన ప్రవచనాన్ని కీర్తన రూపంలో అందించారు. అశేష జన వాహిని తరలిరావడంతో జన్మదిన ఉత్సవం పండుగలా సాగింది.

## మీలాద్ ఉన్ నబీ సందర్భంగా ఘనంగా అన్నదానం

**కులమతాలకు అతీతంగా అందరికీ అన్నదానం**
**- మైనారిటీ యువకుల ధాతృత్వం**

నాగర్‌కర్నూల్, ఆగస్టు 28 (ప్రజా కలం ): మహమ్మద్ ప్రవక్త జన్మదినాన్ని పురస్కరించుకొని నాగర్‌కర్నూల్ ముస్లిం మైనారిటీ యువకుల ఆధ్వర్యంలో శుక్రవారం అన్నదాన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. వక్ఫ్ కాంప్లెక్స్ ముందు



ప్రధాన రహదారి పక్కన ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమాన్ని మాజీ వక్ఫ్ బోర్డు అధ్యక్షుడు, కాంగ్రెస్ పార్టీ మైనారిటీ సెల్ జిల్లా అధ్యక్షుడు హబీబ్ ఉర్ రహ్మాన్, కౌన్సిలర్ మహమ్మద్ నిజాం, సీనియర్ జర్నలిస్ట్ అహ్మదుల్లా ఖాన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యువత సామాజిక సేవా కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటూ సమాజానికి ఆదర్శంగా నిలవాలని సూచించారు. కులమతాలకు అతీతంగా పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించిన మైనారిటీ యువకులను అభినందించారు.
భూమిపై ఉన్న సకల జీవజాతులతో పాటు ప్రతి మనిషిని మానవత్వంతో చూడడమే మహమ్మద్ ప్రవక్త బోధించిన ప్రధాన సందేశమని వారు పేర్కొన్నారు. ప్రతి ఒక్కరినీ సమానంగా చూస్తూ కుల, మత భేదాలకు అతీతంగా సమాజ సేవే లక్ష్యంగా యువత ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.
ఈ కార్యక్రమంలో యువజన సంఘం సభ్యులు మహమ్మద్ నవాజ్, మహమ్మద్ నసీర్, మహమ్మద్ రియాజ్, మహమ్మద్ జునైద్, మహమ్మద్ మహమూద్, నవాబ్, మహమ్మద్ వాసిఫ్‌తో పాటు ముస్లిం మైనారిటీ యువకులు, మత పెద్దలు, ముస్లిం సంఘాల బాధ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా సర్పంచ్ శైలజ శ్రీనివాస్ రెడ్డి

**రోడ్లకు అడ్డుగా ఉన్న చెట్లు, కొమ్మలు, పొదల తొలగింపునకు చర్యలు**

గద్వాల ప్రతినిధి ఆగస్టు 28 ప్రజా కలం:

గ్రామ అభివృద్ధి, సమస్యల పరిష్కారమే లక్ష్యంగా బిజ్వారం గ్రామ సర్పంచ్ వై. శైలజ శ్రీనివాస్ రెడ్డి నిరంతరం కృషి చేస్తున్నారని గ్రామ ప్రజలు అభినందిస్తున్నారు. ప్రజలకు ఎలాంటి సమస్య ఎదురైనా వెంటనే స్పందిస్తూ, గ్రామంలో మెరుగైన సదుపాయాల కల్పనకు చర్యలు చేపడుతున్నారు.
ఇందులో భాగంగా ప్రజల రాకపోకలకు ఇబ్బందిగా మారిన బిజ్వారం--అమరావాయి, బూరెడ్డిపల్లి--గద్వాల రహదారుల పక్కన పెరిగిన చెట్లు, కొమ్మలు, పొదలను తొలగించి రహదారులను సాఫీగా మార్చేందుకు చర్యలు చేపట్టారు. దీంతో వాహనదారులు, ప్రజలకు రాకపోకలు సులభతరం కానున్నాయి.
గ్రామంలో మౌలిక సదుపాయాల మెరుగుదలతో పాటు ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించేందుకు సర్పంచ్ చేస్తున్న కృషిని గ్రామ ప్రజలు అభినందించారు. ఇదే స్ఫూర్తితో గ్రామ అభివృద్ధికి మరింత కృషి చేయాలని కోరుతూ సర్పంచ్‌కు గ్రామ ప్రజలు ధన్యవాదాలు తెలిపారు. ప్రజా సేవే పరమావధి.. గ్రామ అభివృద్ధే లక్ష్యం" అనే నినాదంతో ముందుకు సాగుతున్న సర్పంచ్ సేవలను ప్రజలు ప్రశంసిస్తున్నారు.



## రాఖీ పండుగ వేళ పోలీస్ స్టేషన్‌లో సందడి

**రాఖీ పండుగను ఘనంగా నిర్వహించిన కోయ్యూరు పోలీస్ స్టేషన్ సిబ్బంది...**
**మహిళా పోలీస్ కానిస్టేబుల్స్ ఎస్ఐ కి రాఖీ కట్టి శుభాకాంక్షలు తెలియజేశారు...**




మల్వార్, ఆగస్టు 28 ప్రజాకలం ప్రతినిధి...

రాఖీ పండుగ సందర్భంగా కోయ్యూరు పోలీస్ స్టేషన్‌లో శుక్రవారం రక్షాబంధన్ వేడుకలు ఆత్మీయంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కొయ్యురు ఎస్ఐ మహేందర్ కుమార్ మహిళా కానిస్టేబుల్ పోలీస్ సిబ్బందికి రాఖీలు కట్టి శుభాకాంక్షలు తెలిపారు.

రాఖీ పండుగ సందర్భంగా ఎస్ఐ మహేందర్ మాట్లాడుతూ అక్క తమ్ముళ్లకు, అన్న చెల్లెలకు ప్రేమానురాగాలకు ప్రతిక రక్షా బంధన్ అన్నారు. బిరగమఅనపోలీస్ స్టేషన్‌లో సోదరభావం, ఆత్మీయత వెల్లివిరిసింది. పోలీసు విధుల్లో భాగంగా ప్రజలకు రక్షణ కల్పిస్తూ నిరంతరం సేవలందిస్తున్న పోలీసు సిబ్బందికి రాఖీలు కట్టి వారి సేవలను అభినందించారు. ఈ సందర్భంగా పోలీసు సిబ్బంది మాట్లాడుతూ రాఖీ పండుగ సోదర--సోదరీమణుల మధ్య ప్రేమానురాగాలకు, పరస్పర రక్షణకు ప్రతీకగా నిలుస్తుందని తెలిపారు. సమాజంలో శాంతిభద్రతలను కాపాడుతూ ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటామని పేర్కొన్నారు. కార్యక్రమంలో పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొని రాఖీ పండుగ శుభాకాంక్షలు పరస్పరం తెలియజేసుకున్నారు. దీంతో కోయ్యూరు పోలీస్ స్టేషన్‌లో పండుగ వాతావరణం నెలకొంది.

## నడిగడ్డ రైతులకు సాగు నీరు అందిస్తాం

ఎర్రవల్లి : రైతులకు సాగునీరు అందించేందుకు కాంగ్రెస్ ప్రభు త్వం చిత్తశుద్ధితో ఉందని, మాటలు కాదు చేతల్లో చూపిస్తామని నాగర్‌కర్నూలు పార్లమెంట్ సభ్యుడు మల్లు రవి అన్నారు. ఎర్రవల్లిలోని సు రవరం వర్ధంతి కార్యక్రమానికి వచ్చిన మల్లుర వి, మాజీ ఎమ్మెల్యే, సంపత్‌కుమార్, చైర్‌పర్సన్ సరితలకు మండల కాంగ్రెస్ నాయకులు ఘన స్వాగతం పలికారు. నెట్టెంపాడు ప్యాకేజి పనులను పూర్తి చేయాలని సాధన సమితి వినతిప త్రం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. నెట్టెంపాడు ప్రాజెక్టు పనులను గ తంలో కాంగ్రెస్ ప్రభుత్వం 90శాతం పనులను పూర్తి చేసిందని గుర్తుచేశారు. కేవలం పది శా తం పనులు పూర్తి చేసేందుకు పదేళ్లు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ నాయకులు పట్టించుకో లేదని మండిపడ్డారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక రైతులకు చాలాపనులు చేసిందని, ఆర్డీఎస్‌కు సంబంధించి మల్లమ్మకుంట, వల్లూరు రిజర్వాయర్లను కూడా త్వరలో పూర్తి చేసేం దుకు ఇటీవల ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో మాట్లాడినట్లు తెలిపారు. సంపత్‌కుమార్ మాట్లడు తూ నెట్టెంపాడు ప్రాజెక్టు దూరదృష్టితో ఏర్పాటు చేసిందని, ఇది రెండు లక్షల ఎకరాలకు నీ రందించేదని పేర్కొన్నారు.

## ఎమ్మెల్యే నివాసం లో ఘనంగా రక్షాబంధన్ వేడుకలు

నిర్మల్ ఆగస్టు 28(ప్రజా కలం జిల్లా ప్రతినిధి)

పట్టణంలోని ఎమ్మెల్యే పవార్ రామరావ్ పటేల్ నివాసం లో రక్షాబంధన్ వేడుకలు ఘనంగా జరిగాయి. కుటుంబ సభ్యులు అంతా కలిసి వేడుకల్లో పాల్గొన్నారు. తన సోదరి శాంతాబాయి ఎమ్మెల్యే పవర్ రామరావ్ పటేల్ కు రాఖీ కట్టి అన్న చెల్లెల అనుబంధాన్ని చాటి చెప్పారు. ఈ సందర్భంగా నియోజకవర్గం ప్రజలకు ఎమ్మెల్యే పవార్ రామరావ్ పటేల్ రాఖీ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. అన్నా చెల్లెలు, అక్క చెల్లెలు అనుబంధానికి ప్రతీకగా వేడుకలు జరుపుకుంటామన్నారు. ఒకరికొకరు రక్షగా ఉంటూ మనమంతా కలిసి దేశానికి రక్షణగా ఉండాలన్నారు.



ప్రజా కలం
శనివారం, ఆగస్టు 29, 2026

# యధేచ్ఛగా అక్రమ కట్టడాలు

హైదరాబాద్ గచ్చిబౌలి అంజయ్యనగర్‌లో నిర్మాణంలో ఉన్న ఏడంతస్తుల భవనం కూలి ఇద్దరి ప్రాణాలను బలిగొన్న ఘటనను మరో నిర్మాణ ప్రమాదంగా మాత్రమే చూడటం తగదు. ఇది నగరాల్లో పెరుగుతున్న అక్రమ నిర్మాణాల సంస్కృతి, బలహీనమైన పర్యవేక్షణ, నిబంధనల అమలులోని లోపాలకు నిదర్శనం. చిన్న స్థలంలో భారీ నిర్మాణం చేపట్టి, నిబంధనలను పక్కనపెట్టి, చివరకు ప్రాణాలను మూల్యంగా చెల్లించడం నగరాభివృద్ధి కాదు.

ఈ ఘటనలో అత్యంత ఆందోళన కలిగించే అంశం ఏమిటంటే.. నిర్మాణ పనులు నిలిపివేయాలని అధికారులు గతంలోనే ఆదేశించినప్పటికీ పనులు కొనసాగినట్లు సమాచారం. అధికారుల ఆదేశాలకే విలువ లేకపోతే.. నోటీసులు ఎందుకు? ఒక నిర్మాణం నిబంధనలకు విరుద్ధంగా ఉందని గుర్తించిన తర్వాత కూడా అది కొనసాగితే, ఆ నిర్లక్ష్యానికి బాధ్యత ఎవరిది అన్న ప్రశ్న తప్పక తలెత్తుతుంది.

అసలు సమస్య ఇక్కడే ఉంది. మన నగరాల్లో నిర్మాణ అనుమతుల కోసం నిబంధనలు కఠినంగానే ఉన్నాయి. ఎన్ని అంతస్తులు నిర్మించాలి, ఎంత విస్తీర్ణంలో నిర్మించాలి, సెట్‌బ్యాక్ ఎంత ఉండాలి, భవనం భద్రతా ప్రమాణాలు ఎలా ఉండాలి అనే అంశాలపై స్పష్టమైన నిబంధనలు ఉన్నాయి. అయినా అక్రమ నిర్మాణాలు పెరుగుతున్నాయంటే నిబంధనల కొరత కాదు.. అమలు లోపమే అసలు సమస్య.

సైబర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోనే వందలాది అనధికార నిర్మాణాలు గుర్తించినట్లు వస్తున్న సమాచారం ఈ సమస్య తీవ్రతను సూచిస్తోంది. అయితే గుర్తించడం మాత్రమే పరిష్కారం కాదు. నిర్మాణం పూర్తయిన తర్వాత చర్యలు తీసుకోవడం కంటే పునాది దశలోనే అక్రమ నిర్మాణాన్ని అడ్డుకోవడం అత్యంత సమర్థవంతమైన మార్గం. ఒక భవనం నిర్మాణం పూర్తయిన తర్వాత దాన్ని కూల్చడం ఖరీదైనదే కాదు.. సామాజికంగా, చట్టపరంగా కూడా సంక్లిష్టం.

ఇక్కడ సాంకేతికత కీలక పాత్ర పోషించగలదు. ప్రతి నిర్మాణ అనుమతిని డిజిటల్ మ్యాప్‌తో అనుసంధానం చేసి, అనుమతించిన స్థల విస్తీర్ణం, అంతస్తుల సంఖ్య, నిర్మాణ పరిమితులను పర్యవేక్షించవచ్చు. డ్రోన్లు, ఉపగ్రహ చిత్రాలు, భౌగోళిక సమాచార వ్యవస్థలు ఉపయోగించి కొత్త నిర్మాణాలను క్రమం తప్పకుండా పరిశీలించాలి. అనుమతికి మించి అదనపు అంతస్తు నిర్మిస్తున్నా, సెట్‌బ్యాక్ ఉల్లంఘిస్తున్నా వ్యవస్థ వెంటనే హెచ్చరిక జారీ చేసేలా సాంకేతిక పరిష్కారాలు రూపొందించాలి.

అలాగే నిర్మాణ అనుమతి వివరాలను ప్రజలకు అందుబాటులో ఉంచాలి. ఒక భవనానికి అనుమతి ఉందా? ఎన్ని అంతస్తులకు అనుమతి ఉంది? నిర్మాణ సంస్థ ఎవరు? సంబంధిత అనుమతి సంఖ్య ఏమిటి? వంటి వివరాలను సులభంగా తెలుసుకునే అవకాశం ఉంటే ప్రజలే మొదటి పర్యవేక్షకులుగా మారగలరు.

మరో ముఖ్యమైన అంశం నిర్మాణ నాణ్యత. అనుమతి ఉన్నంత మాత్రాన భవనం సురక్షితమని కాదు. నాణ్యత లేని నిర్మాణ సామగ్రి, అనుభవం లేని కాంట్రాక్టర్లు, నిబంధనలకు విరుద్ధమైన మార్పులు, తగిన ఇంజినీరింగ్ పర్యవేక్షణ లేకపోవడం కూడా ప్రమాదాలకు దారితీయవచ్చు. అందువల్ల నిర్మాణ అనుమతితో పాటు కీలక దశల్లో నాణ్యత తనిఖీలు తప్పనిసరి కావాలి.

అక్రమ నిర్మాణాల విషయంలో 'నోటీసు ఇచ్చాం' అనే జవాబు ఇక సరిపోదు. పనులు నిలిపివేయాలని ఆదేశించిన తర్వాత కూడా నిర్మాణం కొనసాగితే వెంటనే సీజ్ చేయాలి. ప్రమాదకర నిర్మాణాలను నిపుణులతో పరిశీలించి, అవసరమైతే చట్టబద్ధ ప్రక్రియలో తొలగించాలి. అదే సమయంలో ఉల్లంఘనలను చూసీ చూడనట్లు వ్యవహరించిన అధికారుల బాధ్యతను కూడా నిర్ధారించాలి.

నగరాభివృద్ధి అంటే కాంక్రీట్ భవనాల సంఖ్య పెరగడం కాదు. సురక్షితమైన భవనాలు, క్రమబద్ధమైన నిర్మాణం, పారదర్శక అనుమతులు, కఠినమైన పర్యవేక్షణ ఉన్నప్పుడే అది నిజమైన అభివృద్ధి.

గచ్చిబౌలి ఘటన మరో వార్తగా మిగిలిపోతే మరో ప్రమాదం కోసం వేచి చూసినట్టే. కూలింది ఒక భవనం మాత్రమే కాదు.. నిబంధనల అమలులోని బలహీనత కూడా బయటపడింది. హైదరాబాద్ వంటి వేగంగా విస్తరిస్తున్న నగరాల్లో ఇకనైనా నిర్మాణ అనుమతుల నుంచి భవనం పూర్తయ్యే వరకు ప్రతి దశను పర్యవేక్షించే సమగ్ర వ్యవస్థ రావాలి.

ప్రమాదం జరిగిన తర్వాత శిథిలాల కింద ప్రాణాల కోసం వెతకడం కంటే.. ప్రమాదానికి దారితీసే అక్రమ నిర్మాణాన్ని పునాదిలోనే అడ్డుకోవడమే సమర్థ విధానం. కట్టడాలు కూలిన తర్వాత స్పందించే యంత్రాంగం కాదు.. అవి కూలకుండా ముందే అప్రమత్తమయ్యే వ్యవస్థే ప్రజలకు నిజమైన భరోసా.

- హెచ్.ప్రతాప్



# రీ--సర్వేను అత్యంత పారదర్శకంగా నిర్వహించాలి

## జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్

జగిత్యాల ప్రతినిధి ఆగస్టు 28 (ప్రజాకలం)

జిల్లాలో చేపట్టిన గ్రామాల రీ--సర్వే కార్యక్రమాన్ని ప్రభుత్వ మార్గదర్శకాలు, నిర్దేశిత కార్యాచరణ ప్రకారం అత్యంత పారదర్శకంగా, పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో జిల్లాలోని తహసీల్దార్లు, గిర్దావర్లు, గ్రామ పాలనాధికారులకు గ్రామాల రీ--సర్వే ప్రక్రియపై సమగ్ర శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, రీ--సర్వే ద్వారా గ్రామాల్లోని ప్రతి భూ కమతాన్ని ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో ఖచ్చితంగా కొలిచి, భూ రికార్డులను నవీకరించడం జరుగుతుందని తెలిపారు. భూ యజమానుల హక్కుల పరిరక్షణతో పాటు భవిష్యత్తులో భూ వివాదాలను నివారించడమే రీ--సర్వే ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. రీ--సర్వే ప్రారంభానికి ముందు గ్రామస్థాయిలో విస్తృత ప్రచారం నిర్వహించి, భూ యజమానులు, పట్టాదారులు, రైతులు, ప్రజాప్రతినిధులకు సర్వే కార్యక్రమంపై పూర్తి అవగాహన కల్పించాలని సూచించారు. గ్రామ సరిహద్దులు, ప్రభుత్వ భూములు, అటవీ భూములు, చెరువులు, కుంటలు, వాగులు, రహదారులు, శ్మశానవాటికలు, ప్రజా అవసరాలకు కేటాయించిన భూములు తదితర సామూహిక ఆస్తులను స్పష్టంగా గుర్తించి రికార్డు చేయాలని ఆదేశించారు. సర్వే సమయంలో రెవెన్యూ రికార్డులు, పాత గ్రామ పటాలు, సేత్వార్, టిప్పన్, ఖాస్రా పహాణి, ప్రస్తుత భూ రికార్డులు, రిజిస్ట్రేషన్ పత్రాలు మరియు క్షేత్రస్థాయి వాస్తవ పరిస్థితులను సమగ్రంగా పరిశీలించాలని తెలిపారు. పాత సర్వే నంబర్లు, కొత్త భూ కమతాల మధ్య సంబంధాన్ని తెలియజేసే కోరిలేషన్ స్టేట్‌మెంట్, ఫీల్డ్ రిజిస్టర్, ల్యాండ్ పార్సిల్ మ్యాప్, గ్రామ పటం తదితర రికార్డులను ఎటువంటి పొరపాట్లకు తావులేకుండా రూపొందించాలని సూచించారు. భూ కమతాల కొలతలు పూర్తయిన అనంతరం సంబంధిత భూ యజమానులకు నోటీసులు జారీ చేసి, వారి సమక్షంలో హద్దులను నిర్ధారించాలని తెలిపారు. అభ్యంతరాలు, క్లెయిమ్‌లు వచ్చినప్పుడు వాటిని నిర్ణీత గడువులో స్వీకరించి, రికార్డులు మరియు క్షేత్రస్థాయి పరిస్థితులను పరిశీలించిన తర్వాత నిష్పక్షపాతంగా పరిష్కరించాలని ఆదేశించారు. గ్రామ పాలనాధికారులు క్షేత్రస్థాయిలో ప్రజలకు అందుబాటులో ఉండి, సర్వే బృందాలకు అవసరమైన భూ రికార్డులు, స్థానిక సమాచారం అందించాలని సూచించారు. గిర్దావర్లు రోజువారీ సర్వే పనులను పర్యవేక్షించాలని, తహసీల్దార్లు మండల స్థాయిలో మొత్తం ప్రక్రియను సమన్వయం చేస్తూ పురోగతిని నిరంతరం సమీక్షించాలని తెలిపారు. రీ--సర్వే అనేది కేవలం భూములను కొలిచే కార్యక్రమం మాత్రమే కాదని, గ్రామంలోని ప్రతి అంగుళం భూమికి సంబంధించిన సమగ్రమైన, శాశ్వతమైన మరియు విశ్వసనీయమైన రికార్డును రూపొందించే కీలక కార్యక్రమమని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. అధికారులు సమన్వయంతో, బాధ్యతాయుతంగా పనిచేసి రీ--సర్వే కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆదేశించారు. శిక్షణ కార్యక్రమంలో రీ--సర్వేకు సంబంధించిన ముందస్తు కార్యక్రమాలు, గ్రామ సరిహద్దుల నిర్ధారణ, గ్రౌండ్ ట్రూతింగ్, భూ కమతాల కొలత, మ్యాపుల తయారీ, రికార్డుల పరిశీలన, ఫారాలు--రిజిస్టర్ల నిర్వహణ, అభ్యంతరాల పరిష్కారం, తుది భూ రికార్డుల రూపకల్పన తదితర అంశాలను అధికారులకు సవివరంగా వివరించారు. ఈ శిక్షణ కార్యక్రమంలో బి.ఎస్. లత అడిషనల్ కలెక్టర్ (రె) , ఫారెస్ట్ , ఆర్ ఓ బి, పంచాయతీ రాజ్, ఇరిగేషన్ జిల్లా అధికారులు , రెవెన్యూ మరియు సర్వే--ల్యాండ్ రికార్డుల శాఖ అధికారులు, తహసీల్దార్లు, మండల సర్వేయర్లు, గిర్దావర్లు, గ్రామ పాలనాధికారులు తదితరులు పాల్గొన్నారు.


# అన్నాచెల్లెళ్ల అనుబంధానికి ప్రతీక రక్షాబంధన్

## మాజీ జడ్పీ చైర్ పర్సన్ --- దావ వసంత సురేష్



జగిత్యాల ప్రతినిధి ఆగస్టు 28 (ప్రజాకలం)

రక్షాబంధన్ పర్వదినాన్ని పురస్కరించుకుని జగిత్యాల రూరల్ మండలం చల్గల్ గ్రామంలోని నూతనంగా ప్రతిష్ఠించిన ముద్ద వెంకటేశ్వరస్వామి ఆలయాన్ని జగిత్యాల జిల్లా తొలి జడ్పీ చైర్‌పర్సన్ దావ వసంత సురేష్ దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామివారి కృపాకటాక్షంతో ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని వారు ఆకాంక్షించారు. అనంతరం అక్కడి సోదరీమణులతో కలిసి రక్షాబంధన్ వేడుకల్లో పాల్గొని రాఖీలు కట్టించుకున్నారు. ఈ సందర్భంగా దావ వసంత సురేష్ మాట్లాడుతూ రాఖీ పౌర్ణమి అన్నాచెల్లెళ్లు, అక్కాతమ్ముళ్ల మధ్య ఉన్న ఆప్యాయత, అనురాగాలకు ప్రతీకగా నిలుస్తుందని అన్నారు. ఈ పర్వదినంతో కుటుంబ సభ్యుల మధ్య బంధాలు మరింత బలపడాలని ఆకాంక్షించారు. రక్షాబంధన్ మన సంస్కృతి, సంప్రదాయాలు, కుటుంబ విలువలను ప్రతిబింబించే పవిత్రమైన పండుగ అని పేర్కొన్నారు. ప్రతి కుటుంబంలో సుఖసంతోషాలు వెల్లివిరియాలని, జగిత్యాల జిల్లా, నియోజకవర్గ ప్రజలందరికీ రక్షాబంధన్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు అయిల్నేని ఆనంద్ రావు, గ్రామ సర్పంచ్ జున్ను రాజేందర్, నాయకులు పడిగేలా గంగారెడ్డి, ఎల్ల రాజన్న, చెట్లపెల్లి సత్యం, ప్రవీణ్ గౌడ్, బాలే చందు, యాళ్ల మహేష్, బొల్లరపు ముత్యం, నలువాల తిరుపతి, జున్ను వెంకటేష్, కోల వెంకటేశ్, ఓగులపు వెంకట రెడ్డి, బందేల రెడ్డి, మగ్గిడి రాజన్న, ఇప్పల గంగాధర్, వీరబత్తిని శ్రీనివాస్, బందేల మల్లయ్య, బందేల అనిల్, శేఖర్, పవన్ కళ్యాణ్, తరాల వెంకటేష్, వంశీ, రాజేందర్, లక్ష్మణ్ రావు తదితరులు పాల్గొన్నారు.



# ధర్మారం ఆదర్శ పాఠశాల విద్యార్థికి బంగారు పతకం

## -రాష్ట్రస్థాయి జూనియర్ అథ్లెటిక్స్ ఛాంపియన్షిప్ అండర్ 20 హై జంప్ లో వనం అఖిల




ధర్మారం, ఆగస్టు 28 : ( ప్రజా కలం ప్రతినిధి )

మండల కేంద్రంలోని తెలంగాణ ఆదర్శ పాఠశాల మరియు కళాశాల లో ఇంటర్ ద్వితీయ సంవత్సరం ఎంపీసీ చదువుతున్న వనం అఖిల రాష్ట్రస్థాయి జూనియర్ అథ్లెటిక్స్ ఛాంపియన్షిప్ లో అండర్ 20 హై జంప్ విభాగం లో మొదటి స్థానం సాధించి బంగారు పథకాన్ని సాధించిందని ప్రిన్సిపాల్ ఈరవేణి రాజ్ కుమార్ తెలివారు. ఈనెల 26 నుండి 27 వరకు హనుమకొండ లో జరిగిన 12వ తెలంగాణ రాష్ట్ర స్థాయి సౌత్ జోన్ జూనియర్ అథ్లెటిక్ ఛాంపియన్షిప్ లో హై జంప్ లో పాల్గొని బంగారు పతకాన్ని సాధించడం జరిగింది. ఈ సందర్భంగా వనం అఖిల ను ప్రిన్సిపాల్ ఈరవైని రాజ్ కుమార్ ప్రత్యేకంగా అభినందించ డం జరిగింది.

ఈ కార్య క్రమం లో వ్యాయామ ఉపాధ్యాయులు బైకాని కొమురయ్య, వేకల సంజీవరావు, ఉపాధ్యా యులు విద్యార్థిని వనం అఖిలను అభినందించారు.



# చెదిరిపోని బంధం.. రక్షాబంధన్

## మాజీ మంత్రి కొప్పులకు అభిమాన సోదరీమణుల రాఖీ

వెల్గటూర్, ఆగస్టు 28, ప్రజాకలం, ప్రతినిధి :

సోదర, సోదరీమణుల ఆప్యాయత, అనురాగాలకు చెరిగిపోని బంధంగా నిలుస్తుంది రక్షాబంధన్. శుక్రవారం రక్షాబంధన్ సందర్భంగా మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ కు తన అభిమాన సోదరీమణులు వెల్గటూర్ మండలానికి సంబందించిన వొల్లాల విజయలక్ష్మి, కాంపెల్లి అపర్ణ, ఆవుల లత , కాల్వ శిరీష కుశనపెల్లి రాజమణి, వనిత, జమున, రాధతో పాటుగా పలువురు సోదరీమణులు రాఖీ కట్టి ఆయన ఆయురా రోగ్యాలు,సుఖసంతోషాలతో ఉండాలని ప్రార్థించారు. హిందూ పంచాంగం ప్రకారం ప్రతి సంవత్సరం శ్రావణ పూర్ణిమ రోజున జరుపుకునే ఈ పండుగ సోదర, సోదరీమణుల బంధాలను బలోపేతం చేయడంతో పాటు సంరక్షణ, గౌరవం, బావోద్వేగం వంటి విలువలను తెలియజేస్తాయి.

### కాంగ్రెస్ క్యాంప్ కార్యాలయంలో

# "రాఖి" పండుగ వేడుకలు..

## మంత్రి లక్ష్మణ్ కుమార్ కి సోదరీమణుల రాఖీ

వెల్గటూర్, ఆగస్టు 28, ప్రజాకలం, ప్రతినిధి :

జగిత్యాల జిల్లా, ధర్మపురి మండల కేంద్రంలో గల కాంగ్రెస్ క్యాంపు కార్యాల యంలో రక్షాబంధన్ కార్యక్రమాన్ని కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కు స్థానిక కౌన్సిలర్లు, నియోజక వర్గంలోని



పలువురు సోదరీ మణులు రాఖీలను కట్టి రక్షాబంధన్ శుభాకాంక్షలను తెలియజేసారు. ఈ సందర్భంగా మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అక్కడకు వచ్చిన సోదరీ మణులకు కానుకలను అందజేసి రక్షాబంధన్ శుభాకాంక్షలు తెలియ జేస్తూ అన్నా,చెల్లెళ్ల అనుబంధానికి ప్రతీకగా నిలిచే ఈ పర్వదినం ప్రతి కుటుంబంలో ఆనందాన్ని నింపాలని ఆకాంక్షించారు. ధర్మపురి నియోజక వర్గంలోని సోదరీమణుల ప్రేమాభి మానాలు, ఆశీర్వాదాలు తనకు ఎల్లప్పుడూ కొండంత అండగా ఉంటాయని పేర్కొన్నారు.

# ఘనంగా పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో జంధ్యాల ధారణ

మెట్‌పల్లి టౌన్ ప్రతినిధి ఆగస్టు 28 (ప్రజాకలం) రాఖీ పౌర్ణమి సందర్భంగా మెట్‌పల్లి పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో జంధ్యాల ధారణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. పద్మశాలి సంఘం పట్టణ అధ్యక్షులు ధ్యావనిపెల్లి రాజారాం ఆధ్వర్యంలో పద్మశాలి సంఘ భవనంలో ఈ కార్యక్రమం జరిగింది. ఉదయం మార్కండేయ ఆలయం నుంచి శివాలయం వరకు మార్కండేయ స్వామివారిని సేవ పల్లకిలో ఊరేగింపుగా తీసుకెళ్లి, శివాలయం వద్ద ప్రత్యేక పూజలు



నిర్వహించారు. అనంతరం పద్మశాలి సంఘ భవనంలో పురోహితులు బుక్కమఠం సంతోష్ ఆధ్వర్యంలో జంధ్యాలకు ప్రత్యేక పూజలు నిర్వహించి, పద్మశాలి కుల సంఘ పెద్దలు జంధ్యాల ధారణ కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాద వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో సంఘ అధ్యక్షులు ధ్యావనిపెల్లి రాజారాం, సంకు ఆనంద్, అన్నం నాగరాజు, బేతు భాస్కర్, ధర్మపురి వేణుగోపాల్, గజం రవి, గుంటుక గౌతమ్, మర్రి భాస్కర్, బొప్పరాతి లక్ష్మణ్, ధ్యావనిపెల్లి గణేష్ తదితరులు పాల్గొన్నారు. పెద్ద సంఖ్యలో పద్మశాలి కులబాంధవులు హాజరయ్యారు.

# ధర్మారం నూతన ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన ఎంబడి శ్రీకాంత్

ధర్మారం, ఆగస్టు 28 : ( ప్రజా కలం ప్రతినిధి )

మండల కేంద్రం లో శుక్రవారం రోజున ధర్మారం మండల నూతన ఎస్సై గా ఎంబడి శ్రీకాంత్ బాధ్యత లు స్వీకరించారు. గత ఎస్సై ఎం ప్రవీణ్ కుమార్ బదిలీ అయిన విషయం తెలిసిందే ఎం ప్రవీణ్ కుమార్ 13 నెలలుగా ఎంతో సమర్థవంతంగా అందరితో ఉదాతనంగా వ్యవహరించి విధులను చక్రమంగా సమర్ధవంతంగా విధులు నిర్వర్తించారు ఎస్సై ప్రవీణ్ కుమార్ బదిలీపై వెళ్లడంతో నూతన ఎస్సై గా ఎంబడి శ్రీకాంత్ బాధ్యతలు స్వీకరించారు. పోలీస్ సిబ్బంది స్వాగతం పలికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమం లో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



## జపాన్ కరాటే నేషనల్ ఛాంపియన్‌షిప్‌లో రిత్విక్‌కు సిల్వర్ మెడల్

### మెట్‌పల్లి డీఎస్పీ రాములు చేతుల మీదుగా ఘన సన్మానం

మెట్‌పల్లి టౌన్ ప్రతినిధి ఆగస్టు 28 (ప్రజాకలం) హైదరాబాద్‌లోని కోట్ల విజయ భాస్కర్ రెడ్డి స్టేడియంలో ఇటీవల నిర్వహించిన జపాన్ కరాటే అసోసియేషన్




నేషనల్ ఛాంపియన్‌షిప్‌లో మెట్‌పల్లికి చెందిన శ్రీరామోజు రిత్విక్ సిల్వర్ మెడల్ సాధించాడు. ఈ సందర్భంగా రిత్విక్ మెట్‌పల్లి డీఎస్పీ రాములును మర్యాదపూర్వకంగా కలిశారు. జాతీయ స్థాయి కరాటే పోటీల్లో ప్రతిభ కనబరిచి సిల్వర్ మెడల్ సాధించిన రిత్విక్‌ను డీఎస్పీ రాములు శాలువాతో సత్కరించి, మెడల్స్ అందజేసి అభినందించారు. రిత్విక్ భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించి మెట్‌పల్లికి, తెలంగాణకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మెట్‌పల్లి స్వర్ణకార సంఘం అధ్యక్షులు వంగల మహేష్, సిల్వర్ జువెలర్స్ మర్చంట్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి కోటగిరి తిరుమలాచారి, తాడూరి శ్రీనివాస్, ఇల్లెందుల రామానుజం, దోనోజు వెంకటేష్, బెజ్జరపు రాధాకృష్ణ, అకోజి శ్రీధర్, శ్రీరామోజు ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## హత్యాయత్నం కేసులో రౌడీషీటర్ అరెస్ట్

### క్యాషియర్‌పై స్టీల్ కడియంతో దాడి.. బీర్ బాటిల్‌తో హత్యకు యత్నం




మెట్ పల్లి:(కోరుట్ల) ప్రతినిధి ఆగస్టు 28 (ప్రజాకలం): కోరుట్ల పట్టణంలోని ఓ మనీబార్ అండ్ రెస్టారెంట్‌లో క్యాషియర్‌పై దాడి చేసి హత్యకు యత్నించిన కేసులో రౌడీషీటర్‌ను కోరుట్ల పోలీసులు అరెస్ట్ చేశారు. పోలీసుల వివరాల ప్రకారం. గురువారం రాత్రి సుమారు 9:30 గంటల సమయంలో బింగి అలియాస్ బంగి నగేశ్ బార్‌లో బీర్ ఇవ్వాలని క్యాషియర్‌ను దుర్భాషలాడాడు. క్యాషియర్ ప్రశ్నించడంతో ఆగ్రహించిన నిందితుడు తన చేతికి ఉన్న స్టీల్ కడియంతో అతడి ముఖంపై దాడి చేసి గాయపరిచాడు. అనంతరం బీర్ బాటిల్‌తో క్యాషియర్ తలపై కొట్టేందుకు ప్రయత్నించగా, బాధితుడు తప్పించుకోవడంతో ప్రాణాపాయం తప్పింది. ఈ ఘటనను ప్రత్యక్ష సాక్షులు గమనించారు. బాధితుడి ఫిర్యాదు మేరకు పోలీసులు హత్యాయత్నం కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఈ క్రమంలో నిందితుడిని శుక్రవారం కోరుట్లలో పోలీసులు అరెస్ట్ చేసి, అతడి వద్ద నుంచి దాడికి ఉపయోగించిన స్టీల్ కడియాన్ని స్వాధీనం చేసుకున్నారు. అనంతరం వైద్య పరీక్షలు నిర్వహించి న్యాయస్థానంలో హాజరుపరిచారు. నిందితుడిపై గతంలోనూ కేసులు బింగి అలియాస్ బంగి నగేశ్ పై గతంలో పలు క్రిమినల్ కేసులు ఉన్నాయని, కోరుట్ల పోలీస్ స్టేషన్‌లో అతనిపై రౌడీ షీట్ కొనసాగుతోందని పోలీసులు తెలిపారు.

చట్టాన్ని చేతుల్లోకి తీసుకుంటే కఠిన చర్యలు

రౌడీషీటర్లు, నేరస్తులు ప్రజలను బెదిరించడం, గొడవలు సృష్టించడం, అక్రమాలకు పాల్పడటం వంటి చర్యలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని కోరుట్ల పోలీసులు హెచ్చరించారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వారిపై చట్ట ప్రకారం కేసులు నమోదు చేసి అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలిస్తామని తెలిపారు. రౌడీషీటర్ల కదలికలపై నిరంతరం నిఘా కొనసాగిస్తున్నట్లు పోలీసులు వెల్లడించారు.

## తిమ్మట గుళికలు మింగి ఆత్మ చేసుకున్న వృద్ధురాలు

### -కొడుకు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన ఎస్ఐ ఎంబడి శ్రీకాంత్

ధర్మారం, ఆగస్టు 28 : ( ప్రజా కలం ప్రతినిధి ) మండలంలో ఎర్రగుంటపల్లి గ్రామాని కి చెందిన శాతరాజుల రాజమ్మ వయస్సు 73 సంవత్సరాలు అను ఆమె యొక్క భర్త గత నాలుగు సంవత్సరంల క్రితం చనిపోగా ఆమె ఒంటరిగా బ్రతుకుంది. అదే క్రమంలో నిన్న మధ్యాహ్నం అందాద 2 గంటల ప్రాంతం లో తన ఒంటరి జీవితం, వృద్ధాప్యం వల్ల జీవితం పై విరక్తి చెంది తిమ్మట గుళికలు మింగి ఆత్మహత్య చేసుకున్నది. అని ఆమె కొడుకు అయినా కొమురయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ధర్మారం ఎస్సై ఎంబడి శ్రీకాంత్ తెలిపారు.

## మందమరి జిఎం కార్యాలయంలో ఘనంగా రాఖి పౌర్ణమి వేడుకలు

### -జిఎం ఎ.న్ రాధాకృష్ణ కు రాఖీలు కట్టిన మహిళ ఉద్యోగులు...

మందమర్రి ఆగస్టు 28 (ప్రజా కలం ప్రతినిధి)మందమర్రి సింగరేణి ఏరియా జనరల్ మేనేజర్ కార్యాలయంలో రాఖీ పౌర్ణమి వేడుకలు శుక్రవారం ఘనంగా జరిగాయి. జీఎం కార్యాలయంలో పనిచేస్తున్న మహిళా ఉద్యోగులందరూ ఏరియా



జనరల్ మేనేజర్ ఎన్.రాధాకృష్ణ కు రాఖీలు కట్టి శుభాకాంక్షలు తెలిపారు. అన్నా చెల్లెళ్ల అనుబంధానికి ప్రతీక అయిన రాఖీ పండుగను పురస్కరించుకుని జీ.ఎం కి రాఖీ కట్టడం ఆనందంగా ఉందని మహిళా ఉద్యోగులు తెలిపారు. ఈ సందర్భంగా జిఎం ఎన్ రాధాకృష్ణ మాట్లాడుతూ మందమర్రి ఏరియాలోని జిఎం కార్యాలయంలో,గనులలో, డిపార్ట్మెంట్ లలో పనిచేస్తున్న మహిళలందరికీ రాఖీ పౌర్ణమి శుభాకాంక్షలు తెలియజేశారు. మహిళా ఉద్యోగులు తనపై చూపిన అభిమానానికి కృతజ్ఞతలు తెలిపారు. సోదర భావంతో మందమర్రి ఏరియాలోని గనులలో డిపార్ట్మెంట్లలో పనిచేస్తున్న మహిళ ఉద్యోగుల సంక్షేమానికి,భద్రతకు ఎల్లప్పుడూ అండగా ఉంటానని అన్నారు. ఈ వేడుకతో కార్యాలయంలో సోదరభావం,ఆత్మీయత వెల్లివిరిసిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జీఎం కార్యాలయం లోని మహిళా సిబ్బంది పాల్గొన్నారు.

# ఆరోగ్యకర జీవనశైలికి క్రీడలు ఆధారం

### -ఘనంగా నేషనల్ స్పోర్ట్స్ డే వేడుకలు



**సుల్తానాబాద్,ఆగస్టు28: (ప్రజాకలం జిల్లాప్రతినిధి)**

జాతీయ క్రీడా దినోత్సవాన్ని పురస్కరించుకుని మేజర్ ధ్యాన్‌చంద్ జయంతి సందర్భంగా సుల్తానాబాద్ ఖేల్ ఇండియా సెంటర్‌లో శుక్రవారం వివిధ క్రీడా కార్యక్రమాలు నిర్వహించారు. స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ తెలంగాణ ఆదేశాల మేరకు, జిల్లా కలెక్టర్ అనుమతితో జిల్లా యువజన,క్రీడా శాఖ ఆధ్వర్యంలో మూడు రోజుల కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. తొలిరోజు మేజర్ ధ్యాన్‌చంద్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం క్రీడాకారులు,విద్యార్థులకు వివిధ క్రీడలు,వ్యాయామాలపై అవగాహన కల్పించారు. ఏక్ గంట్ ఖేల్ కే మైదాన్ మే అనే నినాదంతో ప్రతి ఒక్కరూ రోజూ కనీసం గంటసేపు మైదానంలో క్రీడలు, వ్యాయామానికి కేటాయించాలని సందేశమిచ్చారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొన్న జిల్లా యువజన,క్రీడా శాఖ అధికారి ఏ. సురేష్,సుల్తానాబాద్ మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ అంతటి పుష్పలత మాట్లాడుతూ ప్రస్తుత జీవన విధానంలో ప్రతి ఒక్కరూ ఒత్తిళ్లకు గురవుతున్నారని,ఆరోగ్యంగా ఉండేందుకు క్రమం తప్పకుండా వ్యాయామం చేయడం అవసరమన్నారు. చిన్నారుల నుంచి పెద్దల వరకు వయస్సుతో సంబంధం లేకుండా ప్రతిరోజూ ఒక గంట మైదానంలో గడపాలని సూచించారు. క్రీడలు శారీరక దారుఢ్యాన్ని పెంపొందించడంతో పాటు మానసిక ఉల్లాసాన్ని అందిస్తాయని పేర్కొన్నారు. క్రీడలు కేవలం పోటీలకు మాత్రమే పరిమితం కాకుండా ఆరోగ్యకరమైన జీవనశైలిలో భాగం కావాలని నిర్వాహకులు సూచించారు. మైదానంలో ప్రతిరోజూ కొంత సమయం గడపడం ద్వారా శారీరక చురుకుదనం పెరుగుతుందని, ఆరోగ్య సమస్యలను దూరంగా ఉంచుకోవచ్చని తెలిపారు.

క్రీడాకారులకు అరటి పండ్ల పంపిణీ

జాతీయ క్రీడా దినోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న క్రీడాకారులకు సుల్తానాబాద్ స్పోర్ట్స్ క్లబ్ ఆధ్వర్యంలో అరటిపండ్లు పంపిణీ చేశారు. క్రీడాకారులు ఉత్సాహంగా వివిధ క్రీడా,వ్యాయామ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ నెల 30వ తేదీ వరకు జాతీయ క్రీడా దినోత్సవంలో భాగంగా మరిన్ని కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో సుల్తానాబాద్ స్పోర్ట్స్ క్లబ్ అధ్యక్షుడు ముస్త్యాల రవీందర్, కార్యదర్శి అమీరిశెట్టి తిరుపతి, సీనియర్ ఫిజికల్ డైరెక్టర్ అంతటి శంకరయ్య,కోచ్ గెల్లు మధుకర్,ఫిజికల్ డైరెక్టర్లు టి.ప్రణయ్,కె.వెంకటేష్,రాకేష్, అజ్జు,ఎల్లరాజు,సాధుల సుగుణాకర్, ఆయుబ్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా ప్రజలకు రాఖీ పండగ శుభాకాంక్షలు: జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా

నిర్మల్ ఆగస్టు 28 (ప్రజా కలం జిల్లా ప్రతినిధి)

రాఖీ పండగ (రక్షాబంధన్) సందర్భంగా ప్రజలందరికీ జిల్లా కలెక్టర్



భవేష్ మిశ్రా హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. అన్నాచెల్లెళ్లు, అక్కాతమ్ముళ్ల మధ్య ప్రేమానురాగాలు, ఆత్మీయతకు ప్రతీకగా నిలిచే రక్షాబంధన్‌ను ప్రతి ఒక్కరూ ఆనందోత్సాహాలతో జరుపుకోవాలని కలెక్టర్ ఆకాంక్షించారు. మహిళలకు రక్షణ, గౌరవం కల్పించాలనే బాధ్యతను ఈ పండుగ గుర్తుచేస్తుందని తెలిపారు. కుటుంబ సభ్యులు, బంధుమిత్రులతో కలిసి పండుగను సంతోషంగా, ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని కోరారు. ప్రజల జీవితాల్లో సుఖసంతోషాలు, సిరిసంపదలు వెల్లివిరియాలని ఆకాంక్షిస్తూ మరోసారి జిల్లా ప్రజలందరికీ రాఖీ పండగ శుభాకాంక్షలు తెలిపారు.

## నవజాత శిశు,మాతృ మరణాల అదుపే లక్ష్యం

### ..పీడియాట్రిక్ వైద్య నిపుణులు

హనుమకొండ ఆగస్టు 28 ప్రజా కలం ప్రతినిధి

నవజాత శిశువులు,చిన్నారుల ఆరోగ్య పరిరక్షణతో పాటు శిశు మరియు మాతృ మరణాల రేటును గణనీయంగా తగ్గించడమే లక్ష్యంగా వరంగల్‌లో 'సెంట్రల్ జోన్ పీడియాట్రిక్స్ కాన్ఫరెన్స్' ప్రారంభమైంది. కాన్ఫరెన్స్ వర్క్‌షాప్ చైర్మన్ డాక్టర్ బలరామ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ సదస్సులో యంగ్ డాక్టర్లకు ఆరు కీలక




అంశాలపై ప్రత్యేక శిక్షణ అందిస్తున్నారు. అత్యవసర పరిస్థితుల్లో శిశువులకు అందించాల్సిన వైద్యం, ఆధునిక చికిత్సా విధానాలపై నిపుణులు అవగాహన కల్పిస్తున్నారు. ఈ సందర్భంగా CIAP ఎగ్జిక్యూటివ్ బోర్డు సభ్యులు డాక్టర్ బి.సుగుణాకర్ రెడ్డి,డాక్టర్ కె.రాజశేఖర్ రావు,డాక్టర్ కె. వెంకటేశ్వర్ రావు,డాక్టర్ ఎం.శేషు మాధవ్,అలాగే/రూబూ ప్రతినిధులు డాక్టర్ గుడూరు విజయ్ కుమార్, డాక్టర్ ఎస్.కృష్ణమూర్తి,డాక్టర్ సుంకోజ్ భాస్కర్,డాక్టర్ ఎన్.ఎల్. శ్రీధర్,డాక్టర్ శ్రీకృష్ణ ఆర్ఎస్‌వీ తదితరులుమాట్లాడుతూ..అత్యవసర వెంటిలేషన్,పాయింట్ ఆఫ్ కేర్ అల్ట్రాసౌండ్ (POCUS),చిన్నారుల్లో పోషకాహార లోపాల నివారణ, అలర్జీల చికిత్స,చిన్నారులపై జరుగుతున్న హింసను అరికట్టడం వంటి అంశాలపై వైద్యులకు ప్రత్యేక అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. IAP ప్రెసిడెన్షియల్ యాక్షన్ ప్లాన్--2026లో భాగంగా బాలల ఆరోగ్య సంరక్షణకు మరింత ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలిపారు. వరంగల్ పీడియాట్రిక్ సొసైటీ నాయకులు డాక్టర్ జి.రమేష్, డాక్టర్ పి.అనిల్ కుమార్,డాక్టర్ అన్వేషిని తదితరులు పాల్గొన్నారు. 2030 నాటికి నిర్దేశించుకున్న సుస్థిర అభివృద్ధి లక్ష్యాలు (SDG) మేరకు శిశు,మాతృ మరణాలను గణనీయంగా తగ్గించడం,నవజాత శిశువులకు మెరుగైన వైద్య సేవలు అందించడం ఈ సదస్సు ప్రధాన ఉద్దేశమని వైద్య నిపుణులు స్పష్టం చేశారు.

## పురుషుల లగ్జరీ ఇంటీమేట్‌వేర్ బ్రాండ్ 'అండ్రెస్' ప్రచారకర్తగా ఊర్వశి రౌతేలా



హైదరాబాద్, ఆగస్టు 28 (ప్రజా కలం ప్రతినిధి)

భారత్‌కి చెందిన సరికొత్త పురుషుల లగ్జరీ ఇంటీమేట్‌వేర్ బ్రాండ్ 'అండ్రెస్'(ఖచీణ=జురూ), సినీ నటి, ఫ్యాషన్ ప్రముఖురాలు ఊర్వశి రౌతేలా ప్రచారకర్తగా తన తొలి కలెక్షన్ మరియు ప్రచార కార్యక్రమాన్ని దేశవ్యాప్తంగా ప్రారంభించారు. రూ.799 నుంచి రూ.1,399 ధరల శ్రేణిలో 13 విభిన్న డిజైన్లతో ఈ ప్రారంభ కలెక్షన్‌ను మార్కెట్లోకి తీసుకొచ్చారు. పురుషుల లోదుస్తుల విభాగంలో సౌకర్యం, సాధారణ అవసరాలు మరియు వినియోగానికే ప్రాధాన్యత ఉండగా, ఈ బ్రాండ్ సరికొత్త లగ్జరీ అనుభూతిని పరిచయం చేస్తోంది.

ఈ కలెక్షన్ మరియు ప్రచార కార్యక్రమాన్ని అండ్రెస్ ఫౌండర్, సీఈఓ శ్రద్ధా చతుర్వేది మరియు నటి ఊర్వశి రౌతేలా లాంఛనంగా ప్రారంభించారు.

పురుషుల లోదుస్తుల విభాగంలో ఇప్పటివరకు ఉన్న సాధారణ రూపురేఖలకు భిన్నంగా సరికొత్త శైలిని తీసుకురావాలని 'అండ్రెస్' స్పష్టమైన లక్ష్యంతో అడుగులు వేస్తోంది. దీని తొలి కలెక్షన్‌లో ఆకర్షణీయమైన ప్రింట్లు, ఊహించని సరికొత్త రంగులు, వినూత్న నమూనాలు మరియు ఆకర్షణీయమైన సిల్హౌట్‌లను అత్యుత్తమ నాణ్యతతో కూడిన తయారీతో మిళితం చేశారు. లోదుస్తులను కేవలం లోపల దాచుకునేలా కాకుండా, అందరి దృష్టిని ఆకర్షించే విధంగా ఈ డిజైన్లను రూపొందించారు. కేవలం భారతీయ ప్రమాణాల ప్రకారం విభిన్నంగా కనిపించే లోదుస్తులను తయారు చేయడమే కాకుండా, ప్రపంచంలో ఎక్కడైనా ప్రత్యేకమైన డిజైన్ ఆధారిత ఉత్పత్తులతో పోటీపడగల బోల్డ్ పురుషుల ఇంటీమేట్‌వేర్‌ను తీర్చిదిద్దడమే ఈ కలెక్షన్ వెనుక ఉన్న ముఖ్య ఉద్దేశం. పారిస్ డిజైన్ శైలి మరియు ఇండోనేషియా తయారీ నైపుణ్యాలతో కూడిన అండ్రెస్, భారతీయ వ్యాపార దార్శనికతను అంతర్జాతీయ స్థాయి డిజైన్, నాణ్యమైన తయారీ నైపుణ్యంతో మేళవించింది.

ఆకర్షణీయమైన డిజైన్లతో పాటు అత్యుత్తమ నాణ్యతా అనుభవాన్ని కూడా ఈ బ్రాండ్ అందిస్తోంది. అండ్రెస్ 90 శాతం మైక్రోమోడల్, 10 శాతం స్పాండెక్స్(రాజూఖఅఎవఇ) కలయికతో రూపొందించిన వస్త్రాన్ని ఉపయోగిస్తోంది. ఇది ఒంటికి ఎంతో మృదువుగా, నునుపుగా, గాలి ధారాళంగా ఆడేలా ఉంటూ, ఒంటిపై మరో చర్మంలాంటి సహజమైన సౌకర్యాన్ని ఇస్తుంది. దీనికి ప్రీమియం క్వాలిటీ నడుము పట్టీలు, పక్కా కొలతలతో కూడిన నాణ్యమైన కుట్టు పనితనం మరింత సౌకర్యాన్ని చేకూరుస్తాయి.

పెళ్లిళ్లు, హనీమూన్లు, వార్షికోత్సవాలు, బహుమతులుగా ఇవ్వడం, డేటింగ్ మరియు ప్రయాణాల వంటి సందర్భాలను అండ్రెస్ ఒక గొప్ప అవకాశంగా చూస్తోంది. తద్వారా పురుషుల లోదుస్తులను కేవలం రోజువారీ అవసరాలకు కొనుగోలు చేసే సాధారణ స్థాయి నుంచి, ప్రత్యేక సందర్భాలలో ధరించే సరికొత్త ఇంటీమేట్‌వేర్ విభాగంగా విస్తరించాలని లక్ష్యంగా పెట్టుకుంది.

## కేజీబీవీ విద్యార్థినులతో ఆత్మీయ కలయిక

### విద్యార్థినుల సమస్యలను తెలుసుకొని వారితో మధ్యాహ్న భోజనం చేసిన డీఈఓ రమేష్ కుమార్

నాగర్‌కర్నూల్ ఆగస్టు 28 ప్రజా కలం( ప్రతినిధి ): రాఖీ పండుగ సందర్భంగా శుక్రవారం నాగర్ కర్నూల్ జిల్లా తాడూర్ మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం (కేజీబీవీ) ని జిల్లా విద్యాశాఖ అధికారి డీఈఓ రమేష్ కుమార్ సందర్శించారు ఈ సందర్భంగా కేజీబీవీ విద్యార్థినిలు రాఖీలు కట్టి రాఖీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. విద్యార్థినుల ఆప్యాయతకు ఆయన అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సోదరభావం, ఆప్యాయత, పరస్పర గౌరవాన్ని పెంపొందించడంలో పండుగలకు ఎంతో ప్రాధాన్యత ఉందన్నారు. విద్యార్థినులు చదువుతో పాటు మంచి విలువలు, క్రమశిక్షణ, సమయపాలన, పట్టుదల వంటి లక్షణాలను అలవర్చుకుని జీవితంలో ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు. విద్యార్థినులతో ఆప్యాయంగా ముచ్చటిస్తూ వారి విద్యాభ్యాసం, పాఠశాలలో కల్పిస్తున్న వసతులు, సమస్యలు భోజనం తదితర అంశాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. విద్యార్థినులతో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు. వారి సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకుని పరిష్కరించేందుకు అధికారులు, ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని సూచించారు. కేజీబీవీల్లో బాలికలకు నాణ్యమైన విద్యతో పాటు సురక్షితమైన, ఆహ్లాదకరమైన విద్యా వాతావరణాన్ని కల్పించాల్సిన బాధ్యత అందరిపైనా ఉందన్నారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు, అధికారులు పరస్పర ఆత్మీయతతో పనిచేసినప్పుడే బాలికల సమగ్ర అభివృద్ధికి అనుకూలమైన వాతావరణం ఏర్పడుతుందని డీఈఓ రమేష్ కుమార్ పేర్కొన్నారు. కార్యక్రమంలో కేజీబీవీ సిబ్బంది, ఉపాధ్యాయులు, విద్యార్థినులు పాల్గొన్నారు.



# విద్యుత్ అమరవీరుల స్ఫూర్తితో పోరాటం కొనసాగిద్దాం

## నూతన విద్యుత్ సవరణ చట్టాన్ని రద్దు చేసే వరకు ఉద్యమం ఆగదు

## సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఆర్. శ్రీనివాసులు

నాగర్‌కర్నూల్, ఆగస్టు 28 (ప్రజా కలం):

విద్యుత్ అమరవీరుల స్ఫూర్తితో నూతన విద్యుత్ సవరణ చట్టాన్ని రద్దు చేసే వరకు పోరాటాన్ని కొనసాగించాలని సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఆర్. శ్రీనివాసులు పిలుపునిచ్చారు. విద్యుత్ అమరవీరుల స్మారక దినోత్సవం సందర్భంగా నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలోని సీపీఎం కార్యాలయంలో విద్యు త్ పోరాట అమరవీరుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఆర్. శ్రీనివాసులు మాట్లాడుతూ.. 2000 సంవత్సరం ఆగస్టు 28న హైదరాబాద్‌లోని బషీర్‌బాగ్‌లో విద్యుత్ ప్రైవేటీకరణ, విద్యుత్ చార్జీల పెంపునకు వ్యతిరేకంగా జరిగిన పోరాటంలో రామకృష్ణ, బాలస్వామి, విష్ణువర్ధన్‌రెడ్డి అమరులయ్యారని గుర్తు చేశారు. వారి త్యాగం, పోరాటం వృథా కాలేదని అన్నారు. ఆనాటి మహోజ్వల ఉద్యమ ఫలితంగానే విద్యుత్ చార్జీల పెంపుపై ప్రభుత్వాలు వెనకడుగు వేశాయని పేర్కొన్నారు.

రైతులకు నేడు అందుతున్న ఉచిత విద్యుత్ కూడా ఆనాటి విద్యుత్ ఉద్యమాల ఫలితమేనని శ్రీనివాసులు అన్నారు. అయితే కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం 2021లో తీసుకొచ్చిన నూతన విద్యుత్ సవరణ బిల్లు ద్వారా మరోసారి ప్రజలపై విద్యుత్ భారాలు మోపేందుకు ప్రయత్నిస్తోందని విమర్శించారు. రైతుల వ్యవసాయ మోటార్లకు స్మార్ట్ మీటర్లు ఏర్పాటు చేసి ఉచిత విద్యుత్‌ను దూరం చేసే ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆరోపించారు.

విద్యుత్ రంగాన్ని ప్రైవేటీకరణ వైపు తీసుకెళ్లడం వల్ల సామాన్య ప్రజలు, రైతులు తీవ్రంగా నష్టపోయే ప్రమాదం ఉందని ఆయన అన్నారు. విద్యుత్ అమరవీరుల త్యాగాలను స్ఫూర్తిగా తీసుకుని ప్రజలు, రైతులు, కార్మికులు ఐక్యంగా ఉద్యమించాలన్నారు

అదేవిధంగా ఆ నాటి విద్యుత్ ఉద్యమంలో కాల్పులు జరిపి ముగ్గురు ఉద్యమకారుల మరణానికి కారణమైన అప్పటి ప్రభుత్వ విధానాలను విమర్శించారు అదే విధంగా నూతన విద్యుత్తు సవరణ చట్టాన్ని రద్దు చేసే వరకు ప్రజా ఉ ద్యమాలను మరింత బలోపేతం చేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు

ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు పొదిల రామయ్య గుంపెల్లి అశోక్ తారా సింగ్ నాయకులు మల్లికార్జున్ శివ శ్రీనివాసులు చారి నిజాం భాష వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు

# ఫౌండేషనల్ లిటరసీ అండ్ న్యూమరసి సెల్ పాయింట్ ఏర్పాటు చేయాలి

## విద్యార్థుల్లో పునాది స్థాయి భాషా గణిత సామర్థ్యాలే లక్ష్యం డీఈఓ రమేష్ కుమార్

నాగర్‌కర్నూల్, ఆగస్టు 28 (ప్రజా కలం):

జిల్లాలోని అన్ని ప్రాథమిక, కాంప్లెక్స్ పాఠశాలల్లో ఫౌండేషనల్ లిటరసీ అండ్ న్యూమరసీ ( ఎఫ్ ఎల్ ఎన్ ) సెల్ఫీ పాయింట్లను ఏర్పాటు చేయాలని జిల్లా విద్యాశాఖ అధికారి రమేష్ కుమార్ సూచించారు. మండల విద్యాశాఖ అధికారి కార్యాలయాల వద్ద కూడా ఎఫ్ ఎల్ ఎన్ సెల్ఫీ పాయింట్లను ఏర్పాటు చేయాలని ఆయన ఆదేశించారు.

1 నుంచి 5వ తరగతి వరకు విద్యార్థుల్లో పునాది స్థాయి. అక్షరాస్యత, సంఖ్యా పరిజ్ఞానాన్ని పెంపొందించడమే ఎఫ్ ఎల్ ఎన్ కార్యక్రమం యొక్క ప్రధాన ఉద్దేశమని డీఈఓ తెలిపారు. విద్యార్థులు చదవడం, రాయడం, విషయాన్ని అర్థం చేసుకోవడం, తమ భావాలను స్పష్టంగా వ్యక్తపరచడం వంటి భాషా నైపుణ్యాలను సాధించేలా ఉపాధ్యాయులు శిక్షణ ఇవ్వాలని సూచించారు.

అదేవిధంగా సంఖ్యలను గుర్తించడం, లెక్కించడం, కూడిక, తీసివేత వంటి ప్రాథమిక గణిత నైపుణ్యాలను విద్యార్థుల్లో అభివృద్ధి చేయాలని పేర్కొన్నారు. విద్యార్థుల వయస్సు, తరగతి స్థాయికి అనుగుణంగా నిర్దిష్ట అభ్యసన లక్ష్యాలను నిర్దేశించి, వాటి సాధనకు ఉపాధ్యాయులు నిరంతరం కృషి చేయాలని సూచించారు. ఎఫ్ ఎల్ ఎన్ సెల్ఫీ పాయింట్లు కేవలం ఫొటోలు దిగే ప్రదేశాలుగా కాకుండా విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, ప్రజల్లో అవగాహన కల్పించే వేదికలుగా ఉపయోగించుకోవాలని డీఈఓ రమేష్ కుమార్ సూచించారు. ప్రతి ఉపాధ్యాయుడు ఇందులో భాగస్వామి కావాలని కోరారు అంతేకాకుండా విద్యార్థులకు ఎఫ్ ఎల్ ఎన్ క ఉద్దేశం, ప్రాధాన్యతను ఉపాధ్యాయులు వివరించి, పునాది స్థాయి అభ్యసన లక్ష్యాలను సాధించేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని అన్నారు. ప్రాథమిక విద్యను బలోపేతం చేయడం ద్వారా విద్యార్థుల భవిష్యత్ అభ్యాసనానికి బలమైన పునాది ఏర్పడుతుందని పేర్కొన్నారు ఈ కార్యక్రమం విజయవంతంగా అమలు చేయడానికి విద్యాశాఖ అధికారులు ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు సమన్వయంతో పని చేయాలని డిఇఓ సూచించారు

# రైతులు తప్పనిసరిగా డిజిటల్ క్రాప్ సర్వే చేసుకోవాలి: ఏఇఓ అంబాదాస్

తానూర్,డిసెంబర్ 28(ప్రజా కలం): మండలం ఝరి బి గ్రామ పంచాయతీ కార్యాలయంలో వ్యవసాయ విస్తరణ అధికారి అంబాదాస్ ఆధ్వర్యంలో రైతులకు డిజిటల్ క్రాప్ సర్వే, క్రాప్ బుకింగ్, ఫర్టిలైజర్ యాప్‌లపై అవగాహన సదస్సు నిర్వహించారు.రైతులు తమ పంటల వివరాలను డిజిటల్ క్రాప్ సర్వేలో తప్పనిసరిగా నమోదు చేసుకోవాలని ఏఇఓ తెలిపారు, దీనివల్ల ప్రభుత్వ పథకాలు, వ్యవసాయ సేవలు సులభంగా అందుతాయన్నారు, ఫర్టిలైజర్ యాప్ ద్వారా ఎరువుల లభ్యత తెలుసుకునే విధానాన్ని వివరించి, రైతుల సందేహాలను నివృత్తి చేశారు,ఈ కార్యక్రమంలో స్థానిక రైతులు, వ్యవసాయ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.



# నాకు నీవు రక్ష నేను నీకు రక్ష...... మనిద్దరం దేశానికి రక్ష.

## =అనుబంధాలకు ప్రత్యేకగా.... రక్షాబంధన్.

## = ఘనంగా గ్రామాల్లో రక్షాబంధన్ వేడుకలు.

## అక్క తమ్ముడికి చెల్లెలు అన్నకి రాఖీలు కట్టి సంబరాలు





**మహబూబ్ నగర్**
**ప్రజా కలం ప్రతినిధి ఆగష్టు 28:**

ఇంతకీ, రక్షాబంధన్ అంటే ఏమిటి? ఇది తోబుట్టువుల మధ్య ఉండే రక్షణా బంధాన్ని గౌరవించే ఒక అందమైన భారతీయ పండుగ. "రక్ష" అంటే రక్షణ, "బంధన్" అంటే బంధం. కాబట్టి దీనిని ఒక సాధారణ దారంలో చుట్టిన వాగ్దానంగా భావించండి. కానీ కాలక్రమేణా ఇది అంతకంటే ఎంతో ఉన్నతంగా పరిణామం చెందింది. ఈ రోజుల్లో, దీనిని కేవలం రక్త సంబంధీకులైన తోబుట్టువులే కాకుండా, బంధువులు, స్నేహితులు, చివరికి మనకు నచ్చిన కుటుంబ సభ్యులు కూడా జరుపుకుంటున్నారు. తద్వారా ప్రేమ, ఐక్యత నలుదిశలా వ్యాపిస్తున్నాయి.

అక్కాచెల్లెళ్లు రంగురంగుల రాఖీ, రోలీ (ఎర్ర కుంకుమ), బియ్యం, వెలిగించిన దీపం, ఇంకా బహుశా ఇంట్లో చేసిన కొన్ని మిఠాయిలతో అలంకరించిన పళ్ళెం (థాలీ) సిద్ధం చేయడంతో ఆ రోజు మొదలవుతుంది. ఆమె తన సోదరుడి మణికట్టుకు రాఖీ కట్టి, అతని నుదుటిపై తిలకం పెట్టి, అతని సంతోషం మరియు దీర్ఘాయువు కోసం ప్రార్థిస్తుంది. దానికి ప్రతిఫలంగా, అతను ఆమెకు తోడుగా ఉంటానని వాగ్దానం చేస్తాడు, తరచుగా బహుమతులు, కౌగిలింతలు మరియు అందరినీ నవ్వించే విందుతో ఆ వాగ్దానాన్ని బలపరుస్తాడు.

ఈ పండుగలో మనకు నచ్చే విషయం ఏమిటంటే, ఇది కుటుంబాలను ఒకచోట చేర్చుతుంది. మన తీరికలేని జీవితాలలో, జీవితాంతం తోడుగా నిలిచే తోబుట్టువుల చిన్న చిన్న గొడవలను కాసేపు ఆగి అభినందించాలని ఇది మనకు గుర్తు చేస్తుంది. ఇక, ఒకవేళ మీరు ఈ చదువుతున్న సోదరుడైతే, మర్చిపోకండి, మీ సోదరిని ఏదైనా మంచి బహుమతితో మురిపించాల్సిన సమయం ఇది!

అన్నదమ్ముల, అక్కచెల్లెళ్ల మధ్య బంధం చాలా ప్రత్యేకమైనది, దానిని మాటల్లో వర్ణించలేము. తోబుట్టువుల మధ్య సంబంధం అసాధారణమైనది మరియు ప్రపంచంలోని ప్రతి ప్రాంతంలోనూ దీనికి ప్రాముఖ్యత ఇవ్వబడుతుంది. అయితే, భారతదేశం విషయానికి వస్తే, తోబుట్టువుల ప్రేమకు అంకితమైన 'రక్షా బంధన్' అనే పండుగ ఉండటం వల్ల ఈ బంధానికి మరింత ప్రాముఖ్యత లభిస్తుంది.

ఇది తోబుట్టువుల మధ్య ప్రేమకు ప్రతీకగా భారతదేశంలో మరియు నేపాల్ వంటి దేశాలలో జరుపుకునే ఒక ప్రత్యేక హిందూ పండుగ. రక్షాబంధన్ పండుగను హిందూ చాంద్రమాన క్యాలెండర్ ప్రకారం శ్రావణ మాసంలో వచ్చే పౌర్ణమి రోజున జరుపుకుంటారు, ఇది సాధారణంగా గ్రెగోరియన్ క్యాలెండర్ ప్రకారం ఆగస్టు నెలలో వస్తుంది.

రక్షా బంధన్ యొక్క అర్థం

ఈ పండుగ 'రక్ష' మరియు 'బంధన్' అనే రెండు పదాల కలయిక. సంస్కృత పరిభాష ప్రకారం, ఈ పండుగకు 'రక్షణ బంధం' అని అర్థం. ఇందులో 'రక్ష' అంటే రక్షణ, 'బంధన్' అంటే ముడివేయడం. ఈ పండుగ మొత్తం మీద, కేవలం రక్త సంబంధీకుల మధ్య మాత్రమే కాకుండా, తోబుట్టువుల మధ్య ఉండే శాశ్వతమైన ప్రేమకు ప్రతీకగా నిలుస్తుంది. దీనిని కజిన్‌లు, అక్కాచెల్లెళ్లు మరియు వదినలు (భాభీ), ఆడపడుచులు మరియు మేనల్లుళ్లు వంటి ఇతర సంబంధీకుల మధ్య కూడా జరుపుకుంటారు.

భారతదేశంలోని వివిధ మతాలలో రక్షా బంధన్ ప్రాముఖ్యత

హిందూమతం– ఈ పండుగను ప్రధానంగా భారతదేశంలోని ఉత్తర, పశ్చిమ ప్రాంతాలతో పాటు నేపాల్, పాకిస్తాన్, మారిషస్ వంటి దేశాలలోని హిందువులు జరుపుకుంటారు.

జైనమతం– ఈ సందర్భాన్ని జైన సమాజం కూడా పవిత్రంగా భావిస్తుంది, ఇక్కడ జైన పురోహితులు భక్తులకు లాంఛనప్రాయమైన జంధ్యాలను అందజేస్తారు.

సిక్కు మతం– తోబుట్టువుల ప్రేమకు అంకితమైన ఈ పండుగను సిక్కులు "రఖర్డి" లేదా రఖరిగా జరుపుకుంటారు.

రక్షా బంధన్ పండుగ యొక్క మూలం

రక్షాబంధన్ పండుగ శతాబ్దాల క్రితమే ప్రారంభమైందని చెబుతారు మరియు ఈ ప్రత్యేక పండుగ వేడుకకు సంబంధించి అనేక కథలు ఉన్నాయి. హిందూ పురాణాలకు సంబంధించిన వివిధ కథనాలలో కొన్ని క్రింద వివరించబడ్డాయి:

భవిష్య పురాణంలోని ప్రాచీన గాథ ప్రకారం, ఒకప్పుడు దేవతలకు, రాక్షసులకు మధ్య భీకర యుద్ధం జరిగింది. ఆకాశం, వర్షాలు, వజ్రాయుధాలకు అధిపతి అయిన ఇంద్రుడు దేవతల పక్షాన యుద్ధం చేస్తుండగా, శక్తివంతమైన రాక్షస రాజు బలి నుండి తీవ్ర ప్రతిఘటన ఎదురైంది. ఆ యుద్ధం చాలా కాలం పాటు కొనసాగి, నిర్ణయాత్మక ముగింపుకు రాలేదు. ఇది చూసిన ఇంద్రుని భార్య సచి, విష్ణుమూర్తి వద్దకు వెళ్ళగా, ఆయన ఆమెకు నూలు దారంతో చేసిన ఒక పవిత్రమైన కంకణాన్ని ఇచ్చాడు. సచి ఆ పవిత్ర దారాన్ని తన భర్త అయిన ఇంద్రుని మణికట్టుకు కట్టింది. చివరికి ఆయన రాక్షసులను ఓడించి అమరావతిని తిరిగి స్వాధీనం చేసుకున్నాడు. ఈ పండుగకు సంబంధించిన పూర్వపు కథనం ప్రకారం, ఈ పవిత్ర దారాలు స్త్రీలు ప్రార్థనల కోసం ఉపయోగించే రక్షలని, యుద్ధానికి వెళ్లేటప్పుడు తమ భర్తలకు కట్టేవారని వర్ణించబడింది. ప్రస్తుత కాలానికి భిన్నంగా, ఆ పవిత్ర దారాలు కేవలం తోబుట్టువుల సంబంధాలకే పరిమితం కాలేదు.

భాగవత పురాణం మరియు విష్ణు పురాణం ప్రకారం, విష్ణుమూర్తి రాక్షస రాజు బలి నుండి మూడు లోకాలను జయించినప్పుడు, ఆ రాక్షస రాజు తనతో పాటు రాజభవనంలో ఉండమని ఆయనను కోరాడు. భగవానుడు ఆ అభ్యర్థనను అంగీకరించి, ఆ రాక్షస రాజుతో కలిసి జీవించడం ప్రారంభించాడు. అయితే, విష్ణుమూర్తి భార్య అయిన లక్ష్మీదేవి తన స్వస్థలమైన వైకుంఠానికి తిరిగి వెళ్లాలని కోరుకుంది. అందువల్ల, ఆమె రాక్షస రాజు బలి మణికట్టుకు రాఖీ కట్టి అతడిని సోదరుడిగా చేసుకుంది. ప్రతిఫలంగా ఏమి ఇవ్వమని అడగ్గా, లక్ష్మీదేవి తన భర్తను ఆ వ్రతం నుండి విడిపించి వైకుంఠానికి తిరిగి వెళ్లనివ్వమని బలిని కోరింది. బలి ఆ అభ్యర్థనకు అంగీకరించడంతో, విష్ణుమూర్తి తన భార్య లక్ష్మీదేవితో కలిసి తన స్థానానికి తిరిగి వచ్చాడు.

సంతోషీ మాత – గణేశుని ఇద్దరు కుమారులైన శుభ్, లాభ్‌లకు సోదరి లేదని వారు నిరాశ చెందారని చెబుతారు. వారు తమ తండ్రిని ఒక సోదరిని ప్రసాదించమని కోరారు. చివరకు నారద మహర్షి జోక్యంతో ఆయన తండ్రి వారికి సోదరిని ఇచ్చి సంతోషపరిచారు. ఈ విధంగా గణేశుడు దివ్య జ్వాలల ద్వారా సంతోషీ మాతను సృష్టించాడు మరియు రక్షాబంధన్ పండుగ సందర్భంగా ఆ ఇద్దరు కుమారులు తమ సోదరిని పొందారు.



కృష్ణుడు మరియు ద్రౌపది – మహాభారత వృత్తాంతం ప్రకారం, ఆ మహా సంగ్రామానికి ముందు పాండవుల భార్య అయిన ద్రౌపది శ్రీకృష్ణునికి రాఖీ కట్టగా, కుంతి తన మనవడైన అభిమన్యునికి రాఖీ కట్టింది.

యముడు మరియు యమున – మరో పురాణ గాథ ప్రకారం, మృత్యుదేవుడైన యముడు 12 సంవత్సరాల పాటు తన సోదరి యమునను చూడటానికి వెళ్ళలేదు, దీనితో ఆమె చాలా దుఃఖించింది. గంగాదేవి సలహా మేరకు, యముడు తన సోదరి యమునను కలవడానికి వెళ్ళాడు. ఆమె చాలా సంతోషించి, తన సోదరుడైన యమునికి ఆతిథ్యం ఇచ్చింది. ఇది యముడికి ఎంతో ఆనందాన్ని కలిగించి, అతను యమునను ఒక బహుమతి అడిగాడు. ఆమె తన సోదరుడిని పదేపదే చూడాలనే తన కోరికను వ్యక్తం చేసింది. ఇది విన్న యముడు, తన సోదరి యమునను అమరత్వం ప్రసాదించాడు, తద్వారా అతను ఆమెను పదేపదే చూడగలిగాడు. ఈ పౌరాణిక గాథ "భాయ్ దూజ్" అనే పండుగకు ఆధారం, ఇది కూడా సోదర–సోదరీ సంబంధంపై ఆధారపడి ఉంటుంది.

ఈ పండుగను జరుపుకోవడానికి గల కారణం


రక్షాబంధన్ పండుగను తోబుట్టువుల మధ్య బాధ్యతకు చిహ్నంగా జరుపుకుంటారు. జీవసంబంధం లేకపోయినా, స్త్రీపురుషుల మధ్య ఉండే ఎలాంటి సోదర–సోదరీ సంబంధాన్ని అయినా వేడుకగా జరుపుకోవడానికి ఈ సందర్భాన్ని ఉద్దేశించారు.

ఈ రోజున, ఒక సోదరి తన సోదరుడి శ్రేయస్సు, ఆరోగ్యం మరియు క్షేమం కోసం ప్రార్థిస్తూ అతని మణికట్టుకు రాఖీ కడుతుంది. దానికి ప్రతిగా సోదరుడు బహుమతులు అందించి, తన సోదరిని ఎలాంటి హాని నుంచైనా మరియు ప్రతి పరిస్థితిలోనూ కాపాడుతానని వాగ్దానం చేస్తాడు. ఈ పండుగను దూరపు కుటుంబ సభ్యులు, బంధువులు లేదా కజిన్‌లకు చెందిన తోబుట్టువులు కూడా జరుపుకుంటారు

# NEET-PG పరీక్షకు పకడ్బందీ ఏర్పాట్లు

## =పరీక్షా కేంద్రాలను పరిశీలించిన అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్





మహబూబ్ నగర్ ప్రజా కలం ప్రతినిధి ఆగష్టు 28:

జిల్లాలో ఆగస్టు 30న నిర్వహించనున్న NEET-PG 2026 పరీక్షకు సంబంధించి చేపట్టిన ఏర్పాట్లను స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్ శుక్రవారం పరిశీలించారు.

జిల్లా కేంద్రం క్రిస్టియన్ పల్లి లో ఫాతిమా స్కూల్, JPNCE,ధర్మాపూర్

లో ఏర్పాటు చేసిన NEET-PG పరీక్షా కేంద్రాలను అదనపు కలెక్టర్ సందర్శించారు. ఈ సందర్భంగా పరీక్షా కేంద్రాల్లో చేపట్టిన ఏర్పాట్లను క్షుణ్ణంగా పరిశీలించి, అభ్యర్థులకు కల్పించనున్న మౌలిక వసతులు, తాగునీరు, విద్యుత్, పారిశుద్ధ్యం, భద్రతా ఏర్పాట్లు తదితర సౌకర్యాలపై అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు.

ఆగస్టు 30న ఉదయం 9:00 గంటల నుంచి మధ్యాహ్నం 12:30 గంటల వరకు పరీక్ష నిర్వహించనున్న నేపథ్యంలో, పరీక్షా కేంద్రాల్లో అవసరమైన అన్ని ఏర్పాట్లను పూర్తిస్థాయిలో సిద్ధంగా ఉంచాలని అదనపు కలెక్టర్ సంబంధిత అధికారులకు సూచించారు. పరీక్షను ప్రశాంతంగా, సురక్షితంగా, క్రమబద్ధంగా నిర్వహించేలా అన్ని చర్యలు చేపట్టాలని, పరీక్షా నిబంధనలను కచ్చితంగా అమలు చేయాలని ఆదేశించారు. పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అవసరమైన సౌకర్యాలు అందుబాటులో ఉండేలా చూడాలని సూచించారు. పరీక్షా కేంద్రాల వద్ద భద్రత, పర్యవేక్షణ, పారిశుద్ధ్యం తదితర అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని, సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి పరీక్షను విజయవంతంగా నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ సూచించారు.

# రైతులందరూ వ్యవసాయ క్షేత్రాల్లో 'వ్యవసాయ కుంటలు' నిర్మించుకోవాలి

## =రాంసింగ్ తండాలో వ్యవసాయ కుంటల పరిశీలన

## =రైతులతో కలిసి రాఖీ పండుగ జరుపుకున్న స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్

మహబూబ్ నగర్ ప్రజా కలం ప్రతినిధి ఆగష్టు 28:

నవాబ్‌పేట మండలం రాంసింగ్ తండాలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్ శుక్రవారం పర్యటించారు. ఈ సందర్భంగా తండా పరిధిలో నిర్మించిన వ్యవసాయ కుంటలను ఆయన స్వయంగా పరిశీలించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో అదనపు కలెక్టర్ మాట్లాడుతూ... రైతులు తమ వ్యవసాయ భూముల్లో తప్పనిసరిగా వ్యవసాయ కుంటలను నిర్మించుకోవాలని పిలుపునిచ్చారు. వర్షపు నీటిని నిల్వ చేసుకోవడం ద్వారా నీటి సంరక్షణతో పాటు భూగర్భ జలాలు గణనీయంగా



పెరుగుతాయని ఆయన తెలిపారు. పంటల సాగు సమయాల్లో లేదా వర్షాభావ (ఎండల) పరిస్థితులు ఏర్పడినప్పుడు ఈ నీరు నీటిపారుదలకు ఎంతో ఉపయోగపడుతుందని, దీనివల్ల పంట దిగుబడి పెరిగి రైతులకు ఆర్థికంగా మేలు జరుగుతుందని వివరించారు.

ఈ పర్యటనలో భాగంగా అడిషనల్ కలెక్టర్ మధుసూదన్ నాయక్ స్థానిక రైతులతో కలిసి రాఖీ పండుగను ఘనంగా జరుపుకున్నారు. రైతులు ఆయనకు రాఖీలు కట్టి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధికారులు, ప్రజాప్రతినిధులు మరియు స్థానిక రైతులు పాల్గొన్నారు.



# బాల సదనం చిన్నారుల ఆప్యాయతకు మురిసిన జిల్లా కలెక్టర్

## కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్‌కు రాఖీలు కట్టి శుభాకాంక్షలు తెలిపిన చిన్నారులు


గద్వాల ప్రతినిధి, ఆగస్టు 28 (ప్రజా కలం):

రాఖీ పౌర్ణమి సందర్భంగా బాల సదనం చిన్నారులు జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్‌కు శుక్రవారం కలెక్టర్ ఛాంబర్‌లో రాఖీలు కట్టి రాఖీ పౌర్ణమి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా చిన్నారులు చూపించిన ప్రేమ, ఆప్యాయతకు జిల్లా కలెక్టర్ ఆనందం వ్యక్తం చేశారు. చిన్నారులతో కలిసి రాఖీ పౌర్ణమి వేడుకలు జరుపుకోవడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. బాల సదనం పిల్లల చదువు, ఆరోగ్యం, సంక్షేమం కోసం ప్రభుత్వం అంకితభావంతో పనిచేస్తోందని తెలిపారు. చిన్నారులు బాగా చదువుకొని జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. అనంతరం బాల సదనం చిన్నారులకు కలెక్టర్ స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డీసీపీవో నర్సింహులు, సూపరింటెండెంట్ వెంకటేశ్వరి, పీఓఐసీ ఇన్‌చార్జ్ సురేష్, బాల సదనం చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.

# పాలేరు మహిళలకు రాఖీ పౌర్ణమి శుభాకాంక్షలు తెలిపిన మాజీ ఎమ్మెల్యే కందాల.

పాలేరు ఆగస్టు 28(ప్రజా కలం న్యూస్ )

కూసుమంచి శుక్రవారం రాఖీ పౌర్ణమి సందర్భంగా పాలేరు నియోజకవర్గ మహిళలకు మాజీ ఎమ్మెల్యే కందాల ఉపేందర్ రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. కూసుమంచి మండలంలో శుక్రవారం ఆయన విస్తృతంగా పర్యటించారు. ఈ



సందర్భంగా పలువురు మహిళలు మాజీ ఎమ్మెల్యేకు రాఖీలు కట్టి తమ ఆత్మీయతను చాటుకున్నారు. మందుల నాగలక్ష్మితో పాటు పలువురు మహిళలు కందాల ఉపేందర్ రెడ్డికి రాఖీలు కట్టగా, ఆయన వారిని ఆప్యాయంగా పలకరించి రాఖీ పౌర్ణమి శుభాకాంక్షలు తెలిపారు. అన్నాచెల్లెళ్ల అనుబంధానికి ప్రతీకగా నిలిచే రాఖీ పండుగ కుటుంబాల్లో సంతోషాన్ని, పరస్పర ప్రేమానురాగాలను నింపాలని ఆయన ఆకాంక్షించారు. అనంతరం కూసుమంచి మండలంలోని పలు గ్రామాల్లో పర్యటించిన కందాల ఉపేందర్ రెడ్డి ఇటీవల మరణించిన కుటుంబాలను పరామర్శించి బాధిత కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. అలాగే అనారోగ్యంతో బాధపడుతున్న పలువురు కార్యకర్తలను, అభిమానులను పరామర్శించి వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. కార్యకర్తలు, ప్రజలతో తనకు ఉన్న అనుబంధం ఎప్పటికీ కొనసాగుతుందని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. ఆయన పర్యటనలో స్థానిక నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.


# అక్రమ బ్లాస్టింగ్ ఆపాలి

## రైతులకు న్యాయం చేయాలి

## : గొంగళ్ల రంజిత్ కుమార్

గద్వాల, ఆగస్టు 28 (ప్రజా కలం):

జోగులాంబ గద్వాల జిల్లా గట్టు మండలం సల్కాపురం గ్రామంలో భారత్‌మాల ప్రాజెక్టు పరిధిలో జరుగుతున్న క్రషర్ మిషన్, బ్లాస్టింగ్ కారణంగా రైతులు, గ్రామస్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని టీఆర్ఎస్ గద్వాల



నియోజకవర్గ ఇన్‌చార్జి గొంగళ్ల రంజిత్ కుమార్ అన్నారు. బ్లాస్టింగ్‌ను వెంటనే నిలిపివేసి, బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. శుక్రవారం జోఖన్‌గట్టు ప్రాంతంలోని బ్లాస్టింగ్ ప్రదేశాన్ని రైతులతో కలిసి పరిశీలించారు. బ్లాస్టింగ్ కారణంగా బోర్లు, పంటలు దెబ్బతినడంతో పాటు ఇళ్లకు బీటలు, రోడ్లు దెబ్బతింటున్నాయని తెలిపారు. దుమ్ము, ధూళితో గ్రామస్థులు ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. సమస్య పరిష్కారం కోసం పురుగుల మందు సేవించి ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన యేసు కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ విషయాన్ని టీఆర్ఎస్ పార్టీ చీఫ్ కల్వకుంట్ల కవిత దృష్టికి తీసుకెళ్లామని తెలిపారు. జిల్లా కలెక్టర్ వెంటనే స్పందించి సంబంధిత కంపెనీపై చర్యలు తీసుకోవాలని కోరారు. సమస్య పరిష్కరించకపోతే రైతులు, గ్రామస్థుల తరఫున టీఆర్ఎస్ ఆధ్వర్యంలో త్వరలో ఉద్యమం చేపడతామని రంజిత్ కుమార్ హెచ్చరించారు.

# పనుల్లో ఎలాంటి జాప్యం లేకుండా అధికారులు సమన్వయంతో పని చేయాలి.

**=జిల్లాలో వివిధ కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాలలో(కె .జి బి.వి) నాబార్డ్ (NABARD) నిధులతో చేపడుతున్న అభివృద్ధి పనులను వేగవంతం చేసి, నిర్దేశిత నాణ్యతా ప్రమాణాలకు అనుగుణంగా నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలి.**

**=స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్ సంబంధిత అధికారులను ఆదేశించారు.**



మహబూబ్ నగర్
ప్రజా కలం ప్రతినిధి ఆగష్టు 28:

నాబార్డ్ నిధుల కింద మంజూరైన పనుల పురోగతిపై శుక్రవారం అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్ సంబంధిత అధికారులతో కలెక్టర్ కార్యాలయంలోని తన ఛాంబర్ నుండి వెబెక్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మండలాల వారిగా వివిధ కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాల(కె .జి బి.వి)లో నాబార్డ్ నిధులతో విద్యా సంక్షేమ మౌలిక వసతుల సంస్థ ద్వారా చేపట్టిన అదనపు తరగతి గదులు, సైన్స్ ల్యాబ్ లు, కిచెన్ షెడ్లు, మరుగు దొడ్లు, ప్రహరీ గోడల నిర్మాణం, తదితర మరమ్మతు పనుల ప్రస్తుత స్థితిగతులను అదనపు కలెక్టర్ పనుల వారీగా సమీక్షించారు. ఇప్పటివరకు పూర్తయిన పనులు, నిర్మాణంలో ఉన్న పనులు, ఇంకా ప్రారంభించాల్సిన పనులు, పెండింగ్ పనుల పురోగతిలో ఎదురవుతున్న సమస్యలు తదితర అంశాలపై అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. పనులు నిర్ణీత ప్రణాళిక ప్రకారం ముందుకు సాగుతున్నాయా లేదా అనే అంశాన్ని క్షేత్ర స్థాయిలో నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. పనుల్లో ఎలాంటి జాప్యం లేకుండా సంబంధిత శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. పెండింగ్‌లో ఉన్న పనులకు సంబంధించి అవసరమైన చర్యలు చేపట్టి, వీలైనంత త్వరగా పూర్తి చేసేలా ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు.

నిర్మాణ పనుల్లో నాణ్యత విషయంలో ఎట్టి పరిస్థితుల్లోనూ రాజీ పడకూడదని అదనపు కలెక్టర్ స్పష్టం చేశారు. ప్రభుత్వం నిర్దేశించిన సాంకేతిక ప్రమాణాలు, నాణ్యతా ప్రమాణాలు, పనుల షెడ్యూల్‌ను తప్పనిసరిగా పాటించాలని సూచించారు. పనుల పురోగతిని ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ, నిర్ణీత గడువులోగా అన్ని పనులను పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అలాగే క్షేత్రస్థాయిలో పనులను తరచూ పరిశీలించి, పనుల నాణ్యత, వేగం, ప్రణాళికాబద్ధమైన అమలును నిర్ధారించాలని సూచించారు. పనుల అమలులో ఎదురయ్యే సమస్యలను వెంటనే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువచ్చి పరిష్కరించుకోవాలని తెలిపారు. నాబార్డ్ నిధులతో చేపడుతున్న పనులు పూర్తయిన తర్వాత విద్యార్థులకు, ముఖ్యంగా కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాల విద్యార్థులకు మెరుగైన వసతులు అందుబాటులోకి వస్తాయని, అందువల్ల పనుల పూర్తి విషయంలో అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్ సూచించారు. సమావేశంలో కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాల (KGBV) డి. జి.సి.ఓ, స్పెషల్ ఆఫీసర్లు (SOs), EWIDC ఈఈ, ఏఈలు పాల్గొన్నారు.

# మూడు నవలల ముచ్చటపై 30న సాహిత్య సభ

## కరపత్రం విడుదల



నాగర్‌కర్నూల్, ఆగస్టు 28 (ప్రజా కలం ): పాలమూరు అధ్యయన వేదిక ఆధ్వర్యంలో 'మూడు నవలల ముచ్చట' పేరుతో ఈ నెల 30న మహబూబ్‌నగర్‌లోని అరుంధతి భవన్‌లో సాహిత్య సభ నిర్వహించనున్నట్లు నాగర్‌కర్నూల్‌కు చెందిన కవులు, కళాకారులు, రచయితలు తెలిపారు. ఈ సందర్భంగా శుక్రవారం నాడు నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని జడ్పీ స్కూల్ గ్రౌండ్ ఆవరణంలో సాహిత్య సభకు సంబంధించిన కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సాహిత్య సభలో జిల్లా కేంద్రానికి చెందిన నవలా రచయిత బెక్కెం జనార్ధన్ రచించిన 'పండుగ సాయన్న', వెంకట్ పవార్ రచించిన తొలి తెలుగు గోర్ బంజారా చారిత్రక నవల 'పోర్య తార', పూర్వ తెలంగాణ సాహిత్య అకాడమీ అధ్యక్షులు నందిని సిద్ధారెడ్డి రచించిన 'నాగటితరం' నవలల పరిచయం, సమీక్షలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ మూడు నవలలు తెలంగాణ మట్టి పొత్తిళ్లలోని చారిత్రక కదలికలకు అద్దం పడుతున్నాయని పేర్కొన్నారు. సుమారు రెండు వందల ఏళ్ల పాలమూరు, తెలంగాణ ప్రాంతాల సామాజిక, సాంస్కృతిక స్థితిగతులకు ఈ రచనలు సజీవ సాక్ష్యాలుగా నిలుస్తాయని తెలిపారు. సామాన్య ప్రజలు నాయకులుగా ఎదిగి తిరుగుబాట్లు చేసిన గాథలు, నాటి ప్రజల జీవన పరిస్థితులు, చరిత్ర, సంస్కృతి, సంప్రదాయాలు, ప్రజల గోస, కష్టాలు, కన్నీళ్లను ఈ చర్చించనున్నట్లు వెల్లడించారు. సాహిత్య సభను విజయవంతం చేసేందుకు కవులు, రచయితలు, కథకులు, నవలాకారులు, ప్రజా ఉద్యమకారులు, సాహిత్యాభిమానులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని నెలపొడుపు సాహిత్య సాంస్కృతిక వేదిక అధ్యక్షులు వనపట్ల సుబ్బయ్య, ఫూలే అంబేద్కర్ అధ్యయన వేదిక కన్వీనర్ గుడిపల్లి నిరంజన్, సీనియర్ జర్నలిస్ట్ కందికొండ మోహన్, అభ్యుదయ రచయితల సంఘం జిల్లా అధ్యక్షులు కల్వకోలు మద్దిలేటి, ప్రముఖ కవి ఎదిరేపల్లి కాశన్న, నవలా రచయిత వెంకట్ పవార్ ఎండి ఖాజ గౌస్ పాషా కపిలవాయి ఆనంద వర్ధన్ తెలిపారు

# రాఖీతో బలపడిన అన్నాచెల్లెళ్ల అనుబంధం

## తమ్ముడు సత్యంకు ప్రేమగా రాఖీ కట్టిన అక్కలు

గద్వాల ప్రతినిధి, ఆగస్టు 28 (ప్రజా కలం):

జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండలం బిజ్వారం గ్రామంలో శుక్రవారం రాఖీ పౌర్ణమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అక్కలు గోకారమ్మ, వెంకటమ్మ, నాగమ్మ, సురేఖ తమ తమ్ముడు సత్యంకు ప్రేమపూర్వకంగా రాఖీ కట్టి, సాంప్రదాయబద్ధంగా బొట్టు పెట్టి, అక్షింతలు వేసి ఆశీర్వదించారు. "నాకు నువ్వు.. నీకు నేను" అంటూ అన్నాచెల్లెళ్ల మధ్య ఉన్న ఆప్యాయతను చాటుకున్నారు. తండ్రి తర్వాత తమ్ముడే అండగా ఉంటాడని, జీవితంలో ఎదురయ్యే కష్టసుఖాలను పరస్పరం పంచుకుంటూ ఒకరికొకరు తోడుగా నిలుస్తామని తెలిపారు.

రాఖీ పండుగ సందర్భంగా అక్కలు తమ తమ్ముడు సత్యం ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యుల మధ్య ప్రేమానురాగాలు వెల్లివిరిశాయి.







# జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా ఖేలో ఇండియా వూషూ శిక్షణ కేంద్రంలో క్రీడా సందడి

నిర్మల్ ఆగస్టు 28 (ప్రజా కలం జిల్లా ప్రతినిధి)

జాతీయ క్రీడా దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా యువజన, క్రీడల శాఖ ఆధ్వర్యంలో భైంసాలోని ఖేలో ఇండియా వూషూ శిక్షణ కేంద్రంలో క్రీడాకారులకు వివిధ వినోదాత్మక క్రీడా పోటీలు నిర్వహించారు. శిక్షణ కేంద్రం కోచ్ సాయికృష్ణ సమన్వయంతో నిర్వహించిన ఈ కార్యక్రమాల్లో క్రీడాకారులు ఉత్సాహంగా పాల్గొన్నారు. వివిధ క్రీడా పోటీల్లో ప్రతిభ కనబరిచి విజేతలుగా



నిలిచిన క్రీడాకారులకు జిల్లా యువజన, క్రీడల శాఖ అధికారి శ్రీకాంత్ రెడ్డి, కౌన్సిలర్ రజిత పతకాలను అందజేసి అభినందించారు.

ఈ సందర్భంగా జిల్లా యువజన, క్రీడల శాఖ అధికారి శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ, మేజర్ ధ్యాన్ చంద్ జయంతిని పురస్కరించుకుని ప్రతి సంవత్సరం ఆగస్టు 29న జాతీయ క్రీడా దినోత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. యువతలో క్రీడలపై ఆసక్తిని పెంపొందించడం, ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవర్చడం, క్రమశిక్షణ, పట్టుదల, జట్టు స్ఫూర్తిని పెంపొందించడమే జాతీయ క్రీడా దినోత్సవం ప్రధాన ఉద్దేశమని పేర్కొన్నారు.

క్రీడలు శారీరక దృఢత్వంతో పాటు మానసిక ఆరోగ్యం, ఆత్మవిశ్వాసం, నాయకత్వ లక్షణాలను పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తాయని అన్నారు. యువత ప్రతిరోజూ క్రీడలు, వ్యాయామం, యోగా వంటి శారీరక కార్యకలాపాలకు సమయం కేటాయించాలని సూచించారు. "ఆరోగ్యమే మహాభాగ్యం -- క్రీడలే ఆరోగ్యానికి పునాది" అనే సందేశాన్ని ప్రతి ఒక్కరూ ఆచరణలో పెట్టాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులు ముగ్ధం విక్రమ్, ప్రకాష్ పాటిల్, ఉప్పు రవీందర్, సాయినాథ్ తదితరులు పాల్గొని క్రీడాకారులను అభినందించారు.

ఖేలో ఇండియా వూషూ శిక్షణ కేంద్రం క్రీడాకారులు, కోచ్‌లు, క్రీడాభిమానులు, ప్రజాప్రతినిధులు, క్రీడా శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

# లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ చేసిన తల్లాడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గొడుగునూరి లక్ష్మారెడ్డి

తల్లాడ, ఆగష్టు, 28 ప్రజా కలం న్యూస్

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతి కుటుంబానికి నూతన విధివిధానాలతో



నూతన టెక్నాలజీతో కొత్త స్మార్ట్ రేషన్ కార్డులను తీసుకువచ్చింది. ఈ సందర్భంగా తల్లాడ మండలంలోని లబ్ధిదారులకు వచ్చిన స్మార్ట్ రేషన్ కార్డులను తల్లాడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గొడుగునూరి లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం లబ్ధిదారులకు అందించారు నూతన టెక్నాలజీతో రూపొందించిన ఈ స్మార్ట్ రేషన్ కార్డులను ప్రతి ఒక్క లబ్ధిదారుడు జాగ్రత్తగా ఉంచుకోవాలని ఈ సందర్భంగా లక్ష్మారెడ్డి సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దుండేటి వీరారెడ్డి, మండల మాజీ జెడ్పిటిసి మూకర ప్రసాదు, కంచపోగు వెంకటేశ్వరరావు, నున్న శ్రీనివాసరావు, జర్నలిస్ట్ ప్రసాదు శీను తదితరులు పాల్గొన్నారు

# సర్పంచ్ కటికి కిరణ్ కుమార్ జన్మదిన వేడుకలు..

తల్లాడ, ఆగస్టు 28 ( ప్రజా కలం న్యూస్): మల్లవరం గ్రామ సర్పంచ్ కటికి. కిరణ్ కుమార్ జన్మదిన వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కటికి. కిరణ్ కుమార్ కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. అనంతరం కిరణ్ కుమార్ కి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేసినారు. మల్లవరం గ్రామ అభివృద్ధికి సర్పంచ్ కటికి .కిరణ్ కుమార్ చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. మల్లవరం గ్రామ ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని ఆకాంక్షించారు. కటికి. కిరణ్ కుమార్ ఆయురారోగ్యాలు, సుఖ సంతోషాలు కలగాలని భవిష్యత్తులో మరింత ఉన్న స్థాయికి ఎదగాలని కోరుకుంటూ వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసినారు. ఈ కార్యక్రమంలో తల్లాడ మండల కిసాన్ జిల్లా అధ్యక్షులు ఎర్రి కృష్ణారావు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కాపా మహేష్, మాజీ సర్పంచ్ గొల్లగూడెం గుండ్ల వెంకటేశ్వర్లు, జమాల్, యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ దుగ్గిదేవర రవీందర్, కుప్పాల నరసింహారావు పాల్గొన్నారు.



# తుక్కుగూడలో రేపు 3 గంటల పాటు విద్యుత్ సరఫరా నిలిపివేత

## మహేశ్వరం విద్యుత్ శాఖ ఏఈ చక్రపాణి

మహేశ్వరం, ఆగస్టు 28,(ప్రజా కలం)



మహేశ్వరం నియోజకవర్గం తుక్కుగూడ సబ్ స్టేషన్ లో అత్యవసర మరమ్మత్తుల దృష్ట్యా 29వ తేదీ, శనివారం ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడనుందని మహేశ్వరం విద్యుత్ శాఖ ఏఈ చక్రపాణి తెలిపారు.

విద్యుత్ అంతరాయం ఉండే ప్రాంతాలు తుక్కుగూడ, సర్దార్ నగర్, బాసగూడ, ఫ్యూచర్ ట్రెండ్స్, ఇసారా ప్రాజెక్ట్స్, కె ఎల్ ఆర్ వర్టెక్స , రిద్విక్ విల్లాస్, మల్లెమాల స్టూడియో, అర్కలా ప్రాజెక్ట్, చల్లా ఏలీట్ , నార్త్ స్టార్, స్పీడ్ ఇన్ఫ్రా, గ్లోబస్ డెవలపర్స్ తదితర ప్రాంతాలు.కావున ఈ ప్రాంతాల వినియోగదారులు సహకరించగలరని, అసౌకర్యానికి చింతిస్తున్నామని ఆయన కోరారు.

# హరీశ్‌రావుకు రాఖీ కట్టిన మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ పద్మాబాయి

## - రాఖీ పౌర్ణమి సందర్భంగా మాజీ మంత్రికి శుభాకాంక్షలు

గజ్వేల్:28 ఆగస్టు 2026 (ప్రజా కలం ప్రతినిధి)

రాఖీ పౌర్ణమి సందర్భంగా గజ్వేల్–ప్రజ్ఞాపూర్ మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ కళ్యాణాకర్ పద్మాబాయి, గజ్వేల్ బీఆర్ఎస్ పార్టీ నాయకురాలు సుగుణ శుక్రవారం కోకాపేట్‌లోని మాజీ మంత్రి,డిప్యూటీ ఫ్లోర్ లీడర్ తన్నీరు హరీశ్‌రావు స్వగృహంలో ఆయనను కలిసి రాఖీలు కట్టారు. ఈ సందర్భంగా హరీశ్‌రావుకు రాఖీ పౌర్ణమి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గజ్వేల్ బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కళ్యాణాకర్ నర్సింగరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా హరీశ్‌రావు మాట్లాడుతూ, రాఖీ పౌర్ణమి సందర్భంగా అభిమానం, ఆప్యాయత,ప్రేమతో తనకు రాఖీలు కట్టిన సోదరీమణులకు హృదయపూర్వక అభినందనలు, శుభాకాంక్షలు తెలిపారు. సోదర––సోదరీమణుల మధ్య ఉన్న ఆత్మీయ అనుబంధానికి రాఖీ పౌర్ణమి ప్రతీకగా నిలుస్తుందని పేర్కొన్నారు.



# ఫ్లెక్సి ప్రింటింగ్ వ్యాపారిపై బెదిరింపులు

## బిఆర్ఎస్ నాయకుడితో సహా ఇద్దరిపై ఎఫ్ ఐ ఆర్ నమోదు!

మల్కాజిగిరి ఆగస్టు 28(ప్రజా కలం ప్రతినిధి)

షాప్‌లోకి అక్రమంగా ప్రవేశించి,తీవ్ర పదజాలంతో దూషిస్తూ బెదిరింపులకు పాల్పడిన ఘటనపై నేరేడ్మెట్ పోలీస్ స్టేషన్‌లో ఎఫ్ఐఆర్ నమోదైంది. పోలీసుల వివరాల ప్రకారం నేరేడ్మెట్ లోని శ్రీ కాలనీ, మధురా నగర్‌కు చెందిన పెద్దిభొట్ల నీతు (50) ఫ్లెక్సి ప్రింటింగ్ వ్యాపారం నిర్వహిస్తున్నారు. గతంలో




తనకు తెలిసిన సునీల్ అనే వ్యక్తికి నమ్మకంతో రూ. 1,00,000 అప్పుగా ఇచ్చారు. కాగా, కస్టమర్ల నుంచి సునీల్ డబ్బులు వసూలు చేసి తనకు ఇవ్వడం లేదని నీతు గుర్తించడంతో, ఇకపై తన షాప్‌నకు రావద్దని సునీల్‌ను హెచ్చరించారు. దీంతో ఆగ్రహం వ్యక్తం చేసిన సునీల్,బిఆర్ఎస్ పార్టీ నాయకుడు జె.కె. సాయిగౌడ్‌తో కలిసి ఆగస్టు 14, 24 మరియు 27 తేదీలలో బాధితురాలి ఫ్లెక్సి ప్రింటింగ్ షాప్‌లోకి అక్రమంగా ప్రవేశించారు. ఆమెను అసభ్య పదజాలంతో దూషిస్తూ, షాప్‌ను మూయించేస్తామని ప్రాణ భయంతో కూడిన తీవ్ర బెదిరింపులకు పాల్పడ్డారు. అంతేకాకుండా షాప్‌లో ఉమ్మివేసి దౌర్జన్యం చేశారు.

వారి నుంచి తనకు ప్రాణహాని ఉందని బాధితురాలు నేరేడ్మెట్ పోలీసులకు ఫిర్యాదు చేయగా,పోలీసులు (Cr. No. 736/2026) సెక్షన్ల నిందితులు సునీల్, జె.కె. సాయిగౌడ్‌లపై BNS సెక్షన్లు 329(4), 79, 351(2) కింద కేసులు నమోదు చేసి ఎస్.ఐ. సాయి అవినాష్ దర్యాప్తు చేస్తున్నారు. ఇదే విషయం ఎమ్మెల్యే అనుచరుల పైన కేసు నమోదు అని మల్కాజిగిరి ప్రచారమాధ్యమాలలో, సోషల్ మీడియాలో కేసుకు సంబంధించి వార్త ప్రచారం జరుగుతోంది.

# పిడమర్తి రవికి రాఖీ కట్టిన సరికొండ రమణమ్మ..

తల్లాడ, ఆగస్టు 28 (ప్రజా కలం న్యూస్):

కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర యువజన నాయకులు పిడమర్తి రవికి తల్లాడ మట్టమ్మ హోటల్ అధినేత సరికొండ రమణమ్మ రాఖీ కట్టారు. రాఖీ పౌర్ణమి సందర్భంగా తల్లాడకు వచ్చిన ఆయనకు ఆమె రాఖీ కట్టి ఆప్యాయంగా పలకరించుకున్నారు. ప్రతి ఏడాది ఆనవాయితీగా సోదర భావంతో రాఖి కడుతూ ఉండటంతో ఇరువురు శుభాకాంక్షలు తెలుపుకున్నారు. అదేవిధంగా హోటల్లో మహిళలందరూ ఆయనకు రాఖీ కట్టి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు వేమి రెడ్డి కృష్ణారెడ్డి ఉన్నారు.



# ఘనంగా వికలాంగుల 19వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

## - సామాజిక న్యాయం కోసం వి.హెచ్.పి.ఎస్ నిరంతర పోరాటం
## -వికలాంగులకు రూ.6 వేల పింఛన్ హామీని వెంటనే అమలు చేయాలి
## - సీఎం రేవంత్‌రెడ్డి ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలి
## -జిల్లా ఇంచార్జ్ వి.ఎస్. రాజు మాదిగ.




సంగారెడ్డి ప్రతినిధి ఆగస్టు 28 ( ప్రజా కలం):

వికలాంగుల హక్కుల పోరాట సమితి (వి.హెచ్.పి.ఎస్) 19వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు సంగారెడ్డి జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ భవన్‌లో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. జిల్లా కన్వీనర్ దేవరంపల్లి అశోక్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో కేక్ కట్ చేసి, వి.హెచ్.పి.ఎస్ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎం.ఆర్.పి.ఎస్ రాష్ట్ర నాయకులు, జిల్లా ఇంచార్జ్ వి.ఎస్. రాజు మాదిగ, ఎం.ఆర్.పి.ఎస్ జిల్లా మాజీ అధ్యక్షులు బుచ్చంద్ర మాదిగ హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా వి.ఎస్. రాజు మాదిగ మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వికలాంగులకు ఇచ్చిన రూ.6 వేల పింఛన్ హామీని వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. వికలాంగుల సంక్షేమం కోసం ప్రభుత్వం మరిన్ని చర్యలు చేపట్టాలని, ఇచ్చిన హామీలను కాలయాపన చేయకుండా అమలు చేయాలని కోరారు.

వి.హెచ్.పి.ఎస్ గత 19 సంవత్సరాలుగా వికలాంగుల హక్కుల కోసం నిరంతరం పోరాటం చేస్తోందన్నారు. వికలాంగులకు విద్య, ఉపాధి, సామాజిక భద్రతతో పాటు ప్రభుత్వ సంక్షేమ పథకాలలో సముచిత ప్రాధాన్యం కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. వికలాంగుల సమస్యల పరిష్కారానికి సంఘం నాయకులు, కార్యకర్తలు ఐక్యంగా పనిచేస్తూ ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని పిలుపునిచ్చారు.

హక్కుల సాధన కోసం భవిష్యత్తులో కూడా ఉద్యమాలను మరింత ఉధృతం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వి.హెచ్.పి.ఎస్ సభ్యులు డేవిడ్, ముజీబ్, ఆసిఫ్, వీరయ్య, రవికుమార్, ఏసన్న, నవీన్ కుమార్, బంగారు కృష్ణ, మోహన్ మరియు ఎం ఆర్ పి ఎస్ అనుబంధం సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాలలో టీవీ చోరీ చేసిన వ్యక్తి అరెస్ట్ - చోరీ సొత్తు స్వాధీనం




గజ్వేల్ నియోజకవర్గం:28 ఆగస్టు 2026 (ప్రజా కలం ప్రతినిధి)

గజ్వేల్ నియోజకవర్గం గౌరారం పోలీస్ స్టేషన్ పరిధిలోని మీనాజీపేట గ్రామంలోని జెడ్పీహెచ్ఎస్ పాఠశాలలో జరిగిన టీవీ చోరీ కేసును పోలీసులు ఛేదించారు. కేసులో నిందితుడైన కాటి మహేష్ కుమార్ (24)ని అరెస్ట్ చేసి,అతని వద్ద నుంచి చోరీకి గురైన బీపీఎల్ కంపెనీకి చెందిన 63 అంగుళాల ఎల్ఈడీ టీవీని స్వాధీనం చేసుకున్నారు.పోలీసుల వివరాల ప్రకారం సూర్యాపేట జిల్లా తిరుమలగిరిలోని సుందరయ్య కాలనీకి చెందిన కాటి మహేష్ కుమార్ డ్రైవర్‌గా పనిచేస్తున్నాడు.ఆటోను అద్దెకు తీసుకుని రాపిడో,ఉబర్,ఓలా వంటి యాప్‌ల ద్వారా డ్రైవింగ్ చేస్తూ జీవనం సాగిస్తున్నాడు. విచారణలో అతడికి గతంలో కూడా దొంగతనాలకు సంబంధించిన కేసుల్లో పోలీసులకు పట్టుబడిన చరిత్ర ఉన్నట్లు వెల్లడైందని పోలీసులు తెలిపారు.అలాగే ఒంగోలు పోలీస్ స్టేషన్ పరిధిలో గంజాయి కేసు కూడా విచారణలో ఉన్నట్లు పేర్కొన్నారు.సుమారు పది రోజుల క్రితం తన భార్య టీవీ కొనివ్వాలని కోరడంతో, సులభంగా డబ్బు సంపాదించాలనే ఉద్దేశంతో టీవీ చోరీ చేయాలని నిందితుడు నిర్ణయించుకున్నట్లు పోలీసులు తెలిపారు.ఈ క్రమంలో ఆగస్టు 19/20వ తేదీ మధ్య రాత్రి మీనాజీపేట గ్రామంలోని జెడ్పీహెచ్ఎస్ పాఠశాల ల్యాబ్ గది తాళం పగులగొట్టి,అందులో ఉన్న బీపీఎల్ కంపెనీకి చెందిన 63 అంగుళాల ఎల్ఈడీ టీవీని చోరీ చేశాడు.అయితే అదే రోజు టీవీని తీసుకెళ్లడం సాధ్యం కాకపోవడంతో సమీపంలోని పొదల్లో దాచిపెట్టాడు. అనంతరం శుక్రవారం టీవీని అక్కడి నుంచి తీసుకుని గౌరారం బస్‌స్టాండ్ వద్ద బస్సు కోసం వేచి ఉండగా పోలీసులు అతడిని గుర్తించి అదుపులోకి తీసుకున్నారు.నిందితుడిని అరెస్ట్ చేసి, అతని వద్ద నుంచి చోరీకి గురైన టీవీని స్వాధీనం చేసుకున్నారు.నిందితుడిని పట్టుకోవడంలో చాకచక్యంగా వ్యవహరించిన గౌరారం ఎస్ఐ ఆరోగ్యం, కానిస్టేబుళ్లు రవి, గౌతంలను గౌరారం సీఐ రవిరాజు అభినందించారు. నిందితుడిపై చట్ట ప్రకారం తదుపరి చర్యలు తీసుకుంటున్నట్లు పోలీసులు తెలిపారు.ప్రజలు తమ పరిసరాల్లో అనుమానాస్పద వ్యక్తులు లేదా కార్యకలాపాలను గమనించినట్లయితే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని గౌరారం పోలీసులు సూచించారు.

# జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా ఖేలో ఇండియా వూషూ శిక్షణ కేంద్రంలో క్రీడా సందడి

నిర్మల్ ఆగస్టు 28 (ప్రజా కలం జిల్లా ప్రతినిధి)

జాతీయ క్రీడా దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా యువజన, క్రీడల శాఖ ఆధ్వర్యంలో భైంసాలోని ఖేలో ఇండియా వూషూ శిక్షణ కేంద్రంలో క్రీడాకారులకు వివిధ వినోదాత్మక క్రీడా పోటీలు నిర్వహించారు. శిక్షణ కేంద్రం కోచ్ సాయికృష్ణ సమన్వయంతో నిర్వహించిన ఈ కార్యక్రమాల్లో క్రీడాకారులు ఉత్సాహంగా పాల్గొన్నారు. వివిధ క్రీడా పోటీల్లో ప్రతిభ కనబరిచి విజేతలుగా నిలిచిన క్రీడాకారులకు జిల్లా యువజన, క్రీడల శాఖ అధికారి శ్రీకాంత్ రెడ్డి, కౌన్సిలర్ రజిత పతకాలను అందజేసి అభినందించారు. ఈ సందర్భంగా జిల్లా యువజన, క్రీడల శాఖ అధికారి శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ, మేజర్ ధ్యాన్ చంద్ జయంతిని పురస్కరించుకుని ప్రతి సంవత్సరం ఆగస్టు 29న జాతీయ క్రీడా దినోత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. యువతలో క్రీడలపై ఆసక్తిని పెంపొందించడం, ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవర్చడం, క్రమశిక్షణ, పట్టుదల, జట్టు స్ఫూర్తిని పెంపొందించడమే జాతీయ క్రీడా దినోత్సవం ప్రధాన ఉద్దేశమని పేర్కొన్నారు. క్రీడలు శారీరక దృఢత్వంతో పాటు మానసిక ఆరోగ్యం, ఆత్మవిశ్వాసం, నాయకత్వ లక్షణాలను పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తాయని అన్నారు. యువత ప్రతిరోజూ క్రీడలు, వ్యాయామం, యోగా వంటి శారీరక కార్యకలాపాలకు సమయం కేటాయించాలని సూచించారు. “ఆరోగ్యమే మహాభాగ్యం –– క్రీడలే ఆరోగ్యానికి పునాది” అనే సందేశాన్ని ప్రతి ఒక్కరూ ఆచరణలో పెట్టాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులు ముగ్ధం విక్రమ్, ప్రకాష్ పాటిల్, ఉప్పు రవీందర్, శ్రీ సాయినాథ్ తదితరులు పాల్గొని క్రీడాకారులను అభినందించారు. ఖేలో ఇండియా వూషూ శిక్షణ కేంద్రం క్రీడాకారులు, కోచ్‌లు, క్రీడాభిమానులు, ప్రజాప్రతినిధులు, క్రీడా శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

# వ్యవసాయ రంగంపై ప్రతికూల ప్రభావం పడకుండా ముందస్తు చర్యలు చేపట్టాలి.

## =స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్ వ్యవసాయ శాఖ అధికారులను ఆదేశించారు.

మహబూబ్ నగర్ ప్రజా కలం ప్రతినిధి ఆగష్టు 28:

జిల్లాలో ఎల్‌నినో ప్రభావంతో వాతావరణ పరిస్థితుల్లో మార్పులు చోటుచేసుకునే అవకాశం ఉన్నందున వ్యవసాయ రంగంపై ప్రతికూల ప్రభావం పడకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్ వ్యవసాయ శాఖ అధికారులను ఆదేశించారు. రైతులకు పంటల సాగుపై నిరంతరం అవగాహన కల్పిస్తూ, వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా సరైన సూచనలు, సలహాలు అందించాలని అన్నారు.

శుక్రవారం కలెక్టర్ కార్యాలయంలోని తన ఛాంబర్ నుంచి వ్యవసాయ శాఖ అధికారులతో ఎల్‌నినో పరిస్థితులు, వాతావరణ మార్పులు, వర్షపాతం, పంటల సాగు, పంటల ప్రస్తుత పరిస్థితి తదితర అంశాలపై అదనపు కలెక్టర్ వెబెక్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా జిల్లాలో నెలకొన్న వాతావరణ పరిస్థితులు, ఇప్పటివరకు నమోదైన వర్షపాతం, మండలాల వారీగా వివిధ పంటల సాగు, పంటల ప్రస్తుత పరిస్థితిని అధికారులను అడిగి తెలుసుకున్నారు. రైతులకు అవసరమైన విత్తనాలు, ఎరువులు, పురుగుమందులు తదితర వ్యవసాయ ఇన్‌పుట్‌ల లభ్యత, సరఫరా పరిస్థితిపై కూడా సమీక్షించారు.

ఎల్‌నినో ప్రభావంతో వాతావరణ పరిస్థితుల్లో మార్పులు సంభవించే అవకాశం ఉన్నందున పంటల పరిస్థితిని నిరంతరం పర్యవేక్షించాలని మధుసూదన్ నాయక్ సూచించారు. మండలాల వారీగా పంటల పరిస్థితిని ఎప్పటికప్పుడు పరిశీలించి, రైతులకు అవసరమైన సాంకేతిక సూచనలు, సలహాలను సకాలంలో అందించాలని ఆదేశించారు.వాతావరణ మార్పులు, వాటి ప్రభావాలపై రైతులకు విస్తృతంగా అవగాహన కల్పించాలని, పంటలకు నష్టం వాటిల్లకుండా తీసుకోవాల్సిన ముందస్తు జాగ్రత్తలను వివరించాలని అన్నారు. ఎల్‌నినో ప్రభావానికి గురయ్యే అవకాశం ఉన్న ప్రాంతాలను ముందుగానే గుర్తించి



ప్రత్యేక పర్యవేక్షణ చేపట్టాలని సూచించారు.వ్యవసాయ శాఖ అధికారులు క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉంటూ రైతుల సమస్యలను వెంటనే గుర్తించి పరిష్కరించాలని, అవసరమైన సాంకేతిక సహకారం అందించాలని అదనపు కలెక్టర్ స్పష్టం చేశారు. రైతులకు అవసరమైన వ్యవసాయ ఇన్‌పుట్‌లు సకాలంలో అందేలా చర్యలు తీసుకోవడంతో పాటు, వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా పంటల సంరక్షణకు అవసరమైన చర్యలను చేపట్టాలని ఆదేశించారు.

ఎల్‌నినో పరిస్థితుల కారణంగా వ్యవసాయ కార్యకలాపాలపై ప్రతికూల ప్రభావం పడకుండా సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని, రైతులకు ప్రభుత్వం నుంచి అందాల్సిన సహాయాన్ని సకాలంలో అందేలా చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు.సమావేశంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి గోవింద నాయక్, మండల వ్యవసాయ అధికారులు ( వ్యవసాయ విస్తరణ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# చేయూత పింఛన్లకు దరఖాస్తుల స్వీకరణకు 31 చివరి తేదీ

సిద్దిపేట జిల్లా ప్రతినిధి:28 ఆగస్టు 2026 (ప్రజా కలం ప్రతినిధి)

చేయూత పథకం కింద కొత్త సామాజిక భద్రతా పింఛన్ల కోసం దరఖాస్తుల స్వీకరణకు ఆగస్టు 31వ తేదీ చివరి గడువని జిల్లా కలెక్టర్ కె. హైమావతి



తెలిపారు. అర్హత ఉన్న వారు గడువులోగా దరఖాస్తు చేసుకోవాలని ఆమె సూచించారు.శుక్రవారం సమీకృత జిల్లా కార్యాలయ సముదాయంలోని కలెక్టర్ ఛాంబర్‌లో తెలంగాణ రాష్ట్ర గ్రామీణ అభివృద్ధి శాఖ జారీ చేసిన చేయూత సామాజిక భద్రత కొత్త పింఛన్ల మంజూరు––2026కు సంబంధించిన గోడపత్రికను కలెక్టర్ ఆవిష్కరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వితంతువులు, ఒంటరి మహిళలు, దివ్యాంగులు,గీత కార్మికులు, చేనేత కార్మికులు,రక్తసంబంధిత వ్యాధులతో బాధపడుతున్న దివ్యాంగులు, ఫైలేరియా వ్యాధిగ్రస్తులకు చేయూత అందించేందుకు కొత్త సామాజిక భద్రతా పింఛన్లు మంజూరు చేయనున్నట్లు తెలిపారు.కొత్త పింఛన్ల కోసం ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకునే గడువు ఆగస్టు 31తో ముగుస్తుందని వెల్లడించారు. ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకున్న అనంతరం గ్రామీణ ప్రాంతాల వారు సంబంధిత గ్రామ పంచాయతీ కార్యదర్శి లేదా ఎంపీడీవో కార్యాలయంలో, పట్టణ ప్రాంతాల వారు వార్డు అధికారి లేదా మున్సిపల్ కమిషనర్ కార్యాలయంలో దరఖాస్తులను సమర్పించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జి డీఆర్‌డీవో రమేష్,అడిషనల్ డీఆర్‌డీఏ సుధీర్ తదితరులు పాల్గొన్నారు.







## రాఖీ పౌర్ణమి వేడుకల్లో ఆత్మీయ అనుబంధం

గజ్వేల్, ఆగస్టు 28 (ప్రజా కలం ప్రతినిధి)

రాఖీ పౌర్ణమి పర్వదినాన్ని పురస్కరించుకుని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్ రావును మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మాదాసు అన్నపూర్ణ శ్రీనివాస్ ఆత్మీయంగా కలిసి రాఖీ పౌర్ణమి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మాదాసు అన్నపూర్ణ శ్రీనివాస్ హరీశ్ రావుకు రాఖీ కట్టి సోదరాభిమానాన్ని చాటుకున్నారు. అనంతరం హరీశ్ రావు ఆమెను ఆప్యాయంగా ఆశీర్వదించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీ కుటుంబంలో నాయకులు, కార్యకర్తల మధ్య ఉన్న అనుబంధం కేవలం రాజకీయాలకే పరిమితం కాకుండా కుటుంబ సభ్యుల్లా కొనసాగుతుందని అన్నారు. హరీశ్ రావుతో తమకున్న సోదర సమానమైన ఆత్మీయ అనుబంధానికి రాఖీ పౌర్ణమి వేడుకలు ప్రతీకగా నిలిచాయని పేర్కొన్నారు.

## అందెల శ్రీరాములు యాదవ్ నివాసానికి బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాంచందర్ రావు



మహేశ్వరం, ఆగస్టు 28 (ప్రజా కలం):

తెలంగాణ బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు ఎన్. రాంచందర్ రావు మహేశ్వరం నియోజకవర్గ బీజేపీ ఇన్‌చార్జ్ అందెల శ్రీరాములు యాదవ్ నివాసానికి విచ్చేశారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో నెలకొన్న ప్రస్తుత రాజకీయ పరిస్థితులు, పార్టీ బలోపేతానికి తీసుకోవాల్సిన చర్యలు, ప్రజా సమస్యలు మరియు భవిష్యత్ కార్యాచరణపై ఇరువురు సుదీర్ఘంగా చర్చించారు. అనంతరం రక్షాబంధన్ పర్వదినాన్ని పురస్కరించుకుని అందెల శ్రీరాములు యాదవ్ కుమార్తెలు రాంచందర్ రావుకి రాఖీలు కట్టి, రక్షాబంధన్ శుభాకాంక్షలు తెలిపి ఘనంగా సత్కరించారు.

## వికలాంగుల హామీలను ప్రభుత్వం నెరవేర్చాలి

మల్కాజిగిరి,ఆగస్టు28,(ప్రజా కలం ప్రతినిధి)

వికలాంగులకు ఎన్నికల సమయంలో ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకులు, మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా ఇంచార్జ్ తిప్పారపు లక్ష్మణ్ మాదిగ డిమాండ్ చేశారు. వికలాంగుల హక్కుల పోరాట సమితి ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని మల్కాజిగిరి చౌరస్తాలో విహెచ్‌పీఎస్ జిల్లా అధ్యక్షుడు వినయ్ మాదిగ ఆధ్వర్యంలో




జెండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన తిప్పారపు లక్ష్మణ్ మాదిగ,ఎం.జె.ఎఫ్ రాష్ట్ర నాయకులు మనోహర్ జెండాను ఆవిష్కరించారు. అనంతరం కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా లక్ష్మణ్ మాదిగ, వినయ్ మాదిగ మాట్లాడుతూ వికలాంగుల హక్కుల కోసం మందకృష్ణ మాదిగ 19 ఏళ్ల క్రితం వికలాంగుల హక్కుల పోరాట సమితి ఉద్యమాన్ని నిర్మించారని తెలిపారు. ఆ ఉద్యమం ద్వారా వికలాంగులకు అనేక హక్కులు, ప్రయోజనాలు సాధించామని పేర్కొన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు వికలాంగుల పెన్షన్‌ను పెంచి అందించాలని డిమాండ్ చేశారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు చట్టసభలు, స్థానిక సంస్థల ఎన్నికల్లో రిజర్వేషన్లు కల్పిస్తున్న విధంగానే వికలాంగులకు కూడా వారి జనాభా నిష్పత్తి ప్రకారం రిజర్వేషన్లు కల్పించాలని కోరారు. వికలాంగులకు దక్కాల్సిన హక్కులు, వాటా సాధించే వరకు భవిష్యత్తులోనూ ఉద్యమాలను కొనసాగిస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో లక్ష్మణ్ కుమార్,బి రజిత,ఎం వెంకటేష్ బి నరసింహ,ఈశ్వరయ్య, అజిరా బేగం,సూరజ్, ప్రకాష్,ఎస్ కీర్తి, తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ నాయకులు గుండా నిరంజన్‌కు రాఖీలు కట్టిన మహిళా కాంగ్రెస్ నాయకురాళ్లు

మల్కాజిగిరి,ఆగస్టు28,(ప్రజా కలం ప్రతినిధి)

రక్షాబంధన్ పర్వదినాన్ని పురస్కరించుకుని మల్కాజిగిరి నియోజకవర్గంలో మహిళా కాంగ్రెస్ ఆధ్వర్యంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. మల్కాజిగిరి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు ఆశా నేతృత్వంలో మహిళా నాయకురాళ్లు కాంగ్రెస్ సీనియర్ నాయకులు గుండె నిరంజన్, యూసుఫ్‌లకు రాఖీలు కట్టి శుభాకాంక్షలు తెలియజేశారు. మల్కాజిగిరికి చెందిన కాంగ్రెస్ మహిళా నాయకురాళ్లు భాగ్యలక్ష్మి, చైతన్య, రాణి, రోజా రమణి, మహాలక్ష్మి, అనిత, జాన్ బి తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొని నాయకులకు అనురాగంగా రాఖీలు కట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... రక్షాబంధన్ పండుగ సోదరీ సోదరుల మధ్య ప్రేమానురాగాలకు, పరస్పర రక్షణకు ప్రతీక అని పేర్కొన్నారు. సమాజంలో ప్రతి ఒక్కరూ మహిళల రక్షణకు, గౌరవానికి ప్రాధాన్యత ఇవ్వాలని, సోదర భావంతో మెలగాలని వారు కాంక్షించారు. ఈ కార్యక్రమంలో పలువురు స్థానిక కాంగ్రెస్ కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.



# తీర్మానాలు చేయని సర్పంచులపై జేఏసీ ఫైర్

## ఫ్యూచర్ సిటీలో మహేశ్వరానికే పెద్దపీట వేయాలి

- ఓఆర్ఆర్ ఆర్ఆర్ఆర్, ఎయిర్ పోర్ట్ తో మహేశ్వరం గోల్డెన్ హబ్
- ఫ్యూచర్ సిటీలో గ్రామ పంచాయతీల విలీనం చేయడానికి అందరూ ఒకే బిఆర్ఎస్ ఎందుకు అడ్డు
- మహేశ్వరం లేకుండా ఫ్యూచర్ సిటీయే లేదు విలీనం చేయాల్సిందే!

-అన్ని గ్రామాలను కలపాలని జేఏసీ అల్టిమేటం -31, సెప్టెం 1న రిలే నిరాహార దీక్షలు

-మహేశ్వరం జర్నలిస్టులు అందరూ జేఏసీలో భాగస్వామ్యం కావాలి




మహేశ్వరం, ఆగస్టు 28, (ప్రజా కలం )

భారత్ ఫ్యూచర్ సిటీలో మహేశ్వరం ప్రాంతాన్ని పూర్తిస్థాయిలో విలీనం చేయాలని డిమాండ్ చేస్తూ ఫ్యూచర్ సిటీ జాయింట్ యాక్షన్ కమిటీ (జేఏసీ ) సంచలన ప్రకటన చేసింది. విలీనానికి నోచుకోని గ్రామాలను వెంటనే కలపాలని, లేకుంటే పోరాటాన్ని ఉ ధృతం చేస్తామని హెచ్చరించింది. శుక్రవారం మహేశ్వరంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో జేఏసీ నేతలు ప్రభుత్వంపై నిప్పులు చెరిగారు.

**ఫ్యూచర్ సిటీలో మహేశ్వరానికే పెద్దపీట వేయాలి**

ఫ్యూచర్ సిటీలో మహేశ్వరానికే పెద్దపీట వేయాలని జేఏసీ చైర్మన్ వత్తుల రఘుపతి అన్నారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా 30 వేల ఎకరాల్లో నిర్మించనున్న భారత్ ఫ్యూచర్ సిటీ మహేశ్వరం గడ్డపైనే ఆధారపడి ఉందన్నారు. ఐటీ, ఏఐ, డేటా సెంటర్లు, లైఫ్ సైన్సెస్, విద్య, వైద్య రంగాల్లో లక్షల కోట్ల పెట్టుబడులు రానున్నాయని, ఇప్పటికే అమెజాన్ వెబ్ సర్వీసెస్ డేటా సెంటర్ శంకుస్థాపనతోనే ఈ ప్రాంతం బ్రాండ్ అయిందని తెలిపారు. ఫ్యూచర్ సిటీ వస్తే స్థానిక యువతకు ప్రత్యక్షంగా, పరోక్షంగా వేలాది ఉద్యోగాలు వస్తాయన్నారు.

**ఓఆర్ఆర్, ఆర్ఆర్ఆర్ , ఎయిర్ పోర్ట్ తో మహేశ్వరం గోల్డెన్ హబ్**

ఔటర్ రింగ్ రోడ్డు, రీజినల్ రింగ్ రోడ్డు, శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయానికి అనుసంధాన రహదారులు, రానున్న బుల్లెట్ ట్రైన్, మెట్రో, రతన్ టాటా 300 ఫీట్ రేడియల్ రోడ్లు, మల్టీమోడల్ రవాణా వ్యవస్థతో మహేశ్వరం రాష్ట్రానికే రవాణా కేంద్రంగా మారబోతోందని పేర్కొన్నారు. దీంతో రియల్ ఎస్టేట్, నిర్మాణం, హోటళ్లు, చిన్న వ్యాపారాలు, సేవా రంగాలు అమాంతం పెరుగుతాయని అన్నారు.

**తీర్మానాలు చేయని సర్పంచులపై జేఏసీ ఫైర్**

మహేశ్వరం, కందుకూరు మండలాల్లోని కొన్ని గ్రామాలు ఇప్పటికే ఫ్యూచర్ సిటీలో విలీనమయ్యాయని, మిగిలిన గ్రామాల సర్పంచులు కూడా వెంటనే ఏకగ్రీవ తీర్మానాలు చేసి ఎంపీడీవోకు, జేఏసీ కి అందజేయాలని జేఏసీ డిమాండ్ చేసింది. ఈ విషయంపై రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కకు, రంగారెడ్డి జిల్లా ఇంఛార్జ్, ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబుకు పలుమార్లు వినతిపత్రాలు ఇచ్చామని గుర్తుచేశారు. జేఏసీ అధ్యక్షుడు కర్నాటి మనోహర్ మాట్లా డుతూ ఇది ఒక్క తరం ప్రయోజనం కాదు, భవిష్యత్ తరాలకు మెరుగైన నగరాన్ని అందించే గొప్ప అవకాశమని, ప్రతి గ్రామ పంచాయతీ ముందుకు రావాలని పిలుపు నిచ్చారు.

**31, సెప్టెం 1న రిలే నిరాహార దీక్షలు**

ఫ్యూచర్ సిటీ విలీనం కోసం తీర్మానం చేయని గ్రామాల సర్పంచుల తీరుకు నిరసనగా ఈ నెల 31వ తేదీ మరియు సెప్టెంబర్ 1వ తేదీన మహేశ్వరంలోని ప్రభుత్వ కార్యాలయాల ముందు రిలే నిరాహార దీక్షలు చేపడతామని జేఏసీ నేతలు తేల్చిచెప్పారు. ఈ సమావేశంలో మహేశ్వరం కాంగ్రెస్ మండల అధ్యక్షుడు వట్టేలా మల్లేష్ యాదవ్, రాష్ట్ర బీజేపీ నాయకుడు కడారి జంగయ్య, సీపీఐ నాయకుడు దత్తునాయక్, బీజేపీ మాజీ ఎంపీటీసీ పోతర్ల సుదర్శన్ యాదవ్, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు కాకిశ్వర్ ముదిరాజ్, ఎమ్మార్పీఎస్ మాజీ మండల అధ్యక్షుడు ఎర్ర గణేష్, జేఏసీ సలహాదారులు కె. జగన్ రెడ్డి, గోటికె రవీందర్ రెడ్డి, నర్సింహా యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



## సీఎం రేవంత్ రెడ్డికి రాఖీ కట్టిన సరిత తిరుపతయ్య

### అన్నాచెల్లెళ్ల ఆత్మీయ అనుబంధానికి ప్రతీకగా రాఖీ పౌర్ణమి వేడుకలు

గద్వాల ప్రతినిధి, ఆగస్టు 28 (ప్రజా కలం):

రాఖీ పౌర్ణమి సందర్భంగా తెలంగాణ రాష్ట్ర గొర్రెలు మరియు మేకల అభివృద్ధి సహకార సమాఖ్య చైర్‌పర్సన్ సరిత తిరుపతయ్య తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డికి రాఖీ కట్టి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డికి రాఖీ కట్టి, అన్నాచెల్లెళ్ల అనుబంధానికి ప్రతీకగా నిలిచే రాఖీ పౌర్ణమి శుభాకాంక్షలు తెలియజేశారు. సీఎం రేవంత్ రెడ్డి ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని సరిత తిరుపతయ్య ఆకాంక్షించారు. తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమం కోసం సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలు మరింత విజయవంతం కావాలని ఆమె ఆకాంక్షించారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల అభివృద్ధితో పాటు పశుపోషకులు, గొర్రెలు, మేకల పెంపకందారుల సంక్షేమానికి ప్రభుత్వం మరింత ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు.

# యాక్షన్ తీసుకునే ధైర్యం చేస్తారా?

హైదరాబాద్ : కొండా సురేఖ, చిన్నారెడ్డిల పదవులను తీసేయాలని కాంగ్రెస్ క్రమశిక్షణ కమిటీ సిఫారసు చేసింది. నివేదికను హైకమాండ్‌కు పంపించారు. కానీ నిర్ణయం ఎప్పుడు వస్తుందో చెప్పడం కష్టం. తెలంగాణ కాంగ్రెస్ రాజకీయాలను, ప్రత్యేకించి పార్టీ అధిష్ఠానం నడుచు కునే తీరును పరిశీలిస్తే.. క్రమశిక్షణారా హిత్యంపై కఠిన చర్యలు తీసుకోవడంలో ఆ పార్టీ చూపే ఆచితూచి అడుగులు వేసే వైఖరి స్పష్టంగా కనిపిస్తుంది. క్రమశిక్షణ తప్పిన నేతలపై వెంటనే వేటు వేయకుం డా, వారు పార్టీకి తీవ్ర స్థాయిలో నష్టం చేకూర్చే వరకు లేదా స్వయంగా నిష్క్రమించే వరకు వేచి చూడటం కాంగ్రెస్ సాంప్రదాయ శైలిగా మారింది. తీన్మార్ మల్లన్న ఉదంతమే ఇందుకు తాజా ఉదాహరణ. బిసి కులగణన నివేదికను పబ్లిక్‌గా నిరసిస్తూ చించివేసినా, పార్టీ విధానాలపై బహిరంగ వ్యాఖ్యలు చేసినా, అధిష్ఠానం తక్షణమే చర్యలకు దిగలేదు. షోకాజ్ నోటీసులు జారీ చేసి సస్పెన్షన్ వేటు వేసే సమయానికి, జరగాల్సిన రాజకీయ నష్టం జరిగిపోయింది. మల్లన్న శైలిని గమనిస్తే ఆయన ఉద్దేశపూర్వ కంగానే సస్పెన్షన్ పొందేలా తీవ్ర వ్యాఖ్య లు చేశారని, అంతవరకు పార్టీ లోపల ఉంటూనే వ్యతిరేక స్వరాలు వినిపించారనే అభిప్రాయం వ్యక్తమైంది. అదేవిధంగా కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి వంటి సీనియర్ నేతలు పార్టీ నాయకత్వంపై పదే పదే విమర్శలు చేసిన సందర్భాల్లోనూ, క్రమశిక్షణా కమిటీ కేవలం నోటీసులతో కాలయాపన చేయడం తప్ప, తీవ్రమైన రాజకీయ ముగింపు ఇవ్వలేకపోయింది. ఈ తరహాలో చర్యలు తీసుకోకపోవడం వెనుక కాంగ్రెస్ అధిష్ఠానానిది



బలహీనతా లేక వ్యూహమా అనేది ఆసక్తికరమైన ప్రశ్న. స్థానిక ప్రాంతీయ నాయకత్వం అతిగా బలోపేతం కాకుండా, నిరంతరం అంతర్గ త వ్యతిరేకత ఉంచడమే హైకమాండ్ ప్రాథమిక ప్రణాళిక అని భావిస్తారు. ప్రాంతీయంగా ఒకే నాయకుడు తిరుగులేని శక్తిగా మారితే అధిష్ఠానంపై ఆధిక్యత సాధిస్తారనే ముందస్తు భయంతో, అస మ్మతి స్వరాలను పూర్తిగా అణచివేయకుం డా సజీవంగా ఉంచడం కాంగ్రెస్ పార్టీ సుదీర్ఘకాలంగా అనుసరిస్తున్న వ్యూహం. ప్రస్తుత రేవంత్ రెడ్డి సర్కారులో ఈ వైఖరి కొత్త సవాళ్లను తెచ్చిపెడుతోంది. ప్రభుత్వాన్ని నడుపుతున్న ముఖ్యమంత్రిపై లేదా కేబినెట్ సహచరులపై సొంత పార్టీ నేతలు గళమెత్తినప్పుడు అధిష్ఠానం చూపే నిర్లిప్తత, తిరుగుబాటు చేసినా తక్షణ పరిణామాలు ఉండవు అనే భరోసాను అసమ్మతి వర్గానికి ఇస్తోంది. కఠిన చర్యల స్థానంలో ఏఐసీసీ ఇన్‌ఛార్జీల ద్వారా బుజ్జగింపు రాజకీయాలు , కమిటీల ఏర్పాటు వంటి తాత్కాలిక పరిష్కారాలు అనుసరించడం వల్ల సమస్యలు సర్దుమణగకపోగా, స్థానిక నాయకత్వ పట్టు సడలిపోతోంది. సమగ్రంగా చూస్తే, పార్టీలో అసమ్మతిని నియంత్రించడంలో కాంగ్రెస్ చూపుతున్న కాలయాపన విధానం దెబ్బలను మరింత పెంచుతుందే తప్ప నయం చేయలేకపోతోంది. కానీ ఆ పార్టీ తీరులో మాత్రం మార్పు రావడం లేదు. మరో వైపు తెలంగాణ కాంగ్రెస్ రాజకీయాల్లో మంత్రి కొండా సురేఖ చుట్టూ ముసిరిన వివాదం హైకమాండ్ వద్దకు చేరింది. పార్టీ అంతర్గత వ్యవహారాలు, ప్రభుత్వంపై వచ్చిన విమర్శల నేపథ్యంలో ఏఐసీసీ దృష్టికి చేరిన ఈ వ్యవహారంలో అధిష్ఠానం తీసుకోబోయే నిర్ణయమే అత్యంత కీలకంగా మారింది. పార్టీ క్రమశిక్షణా కమిటీ , ఢిల్లీ పెద్దలు ఎలాంటి నిర్ణయం తీసుకున్నా దానికి కట్టుబడి ఉంటానని, హైకమాండ్ ఆదేశాల తర్వాతే తన తదుపరి రాజకీయ అడుగులు ఉంటాయని కొండా సురేఖ తన అనుచరులు, సన్నిహితుల వద్ద స్పష్టం చేసినట్లు తెలుస్తోంది. ఈ వివాదంలో తన కుమార్తె సుస్మిత పటేల్ చేసిన వ్యాఖ్యలపై వస్తున్న ఆరోపణలను కొండా సురేఖ తీవ్రంగా ఖండిస్తున్నారు. స్వతంత్ర అభిప్రాయాలు కలిగిన తన కుమార్తె మాట్లాడిన మాటలకు, పార్టీలో సుదీర్ఘ అనుభవం ఉన్న తనను బాధ్యురాలిని చేయడం సరికాదనేది ఆమె ప్రధాన వాదనగా ఉంది. ఏఐసీసీ పెద్దల వద్దకు ఈ అంశం వెళ్లినా, తనకు జరిగిన అన్యాయాన్ని , దారితీసిన పరిస్థితులను వివరిస్తే అధిష్ఠానం తప్పకుండా న్యాయం వైపే నిలుస్తుందనే దృఢమైన నమ్మకంతో ఆమె ఉన్నారు. అయితే, ఒకవేళ పార్టీ క్రమశిక్షణా కమిటీ లేదా అధిష్ఠానం కఠిన చర్యలకు మొగ్గు చూపి, రాజీనామా చేయాలని ఆదేశిస్తే దానికి కూడా సిద్ధపడాలనే ఆలోచనలో కొండా సురేఖ ఉన్నట్లు సమాచారం. కేవలం మంత్రి పదవికి మాత్రమే పరిమితం కాకుండా, శాసనసభ్యత్వానికి కూడా రాజీనామా చేసి తమ ఆత్మగౌరవాన్ని చాటుకోవాలని ఆమె వర్గం సన్నాహాలు చేస్తోంది. ఈ పరిణామం తెలంగాణ కాంగ్రెస్‌లో ముఖ్యంగా ఉమ్మడి వరంగల్ జిల్లా రాజకీయాల్లో తీవ్ర ఉత్కంఠను రేపుతోంది. మరోవైపు, కాంగ్రెస్ హైకమాండ్ తీసుకునే నిర్ణయం కోసం ఇటు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వర్గంతో పాటు పార్టీలోని కీలక నేతలందరూ ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. క్రమశిక్షణారాహిత్యంపై చర్యలు తీసుకుని ఇతరులకు హెచ్చరిక పంపాలా, లేక సీనియర్ నేత కావడంతో సర్దుబాటు మార్గాన్ని ఎంచుకోవాలా అనే కోణంలో ఢిల్లీ పెద్దలు ఆలోచిస్తున్నట్లు తెలుస్తోంది.

Corporate .Office :1-7-511/4, Gemini Colony, Near Pochamma Temple, Zamistanpur, HYDERABAD, TELANGANA, 500020 Cell: 9010972526

Printed, Published and owned by **KALAKONDA RAMAKRISHNA**, Printed at **TEJOMAI PUBLICATION**, H.No. 2-24/98/BLN Colony, IDA Uppal Medchal-Malkajgiri, Hyderabad, Telangana-50013
Published from H.No.10-1-7, Bada Bazar, Beside Pothalingaiah Temple, Azam Raod, Nizamabad,TS -503001 TELANGANA - 503001.
Editor: **KALAKONDA RAMAKRISHNA**, **PRGI.No. TELTEL/2010/33275,** Cell: 90109 72526, Email:prajakalam2010@gmail.com